

# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 1, ఆగష్టు 2025 | 16 పేజీలు


## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్



ముస్తాబాద్, ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ముస్తాబాద్ మండల నామాపూర్ గ్రామం లోని తెలంగాణ మోడల్ స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

16వ పేజీలో...

## అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు పంపిణీ

### సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



# పేద ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

గొల్లపల్లి, ప్రభాతవార్త : అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గురువారం గొల్లపల్లి మండల కేంద్రంలోని శ్యాంసుందర్ రెడ్డి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన రేషన్ కార్డులు, కళ్యాణ్ లక్ష్మి, షాది ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్‌తో కలిసి సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు హాజరయ్యారు. గొల్లపల్లి మండలానికి మంజూరైన 1658 నూతన రేషన్ కార్డులు, 67 లక్షల రూపాయల విలువ గల 67 కళ్యాణ లక్ష్మి చెక్కులు, 18 లక్షల విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.

8వ పేజీలో...

# భూ సర్వేలు సక్రమంగా చేయాలి



3వ పేజీలో...

- పట్టదారుల వివరాలను పారదర్శకంగా ఎంక్వయిరీ చేయాలి
- రెండు రోజుల్లో రిపోర్ట్ అందించాలి
- రాష్ట్ర సిసిఎల్ఎ : కమిషనర్ లోకేష్ కుమార్
- సర్వే సెటిల్మెంట్ కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంతు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: రీ సర్వే చేసిన పట్టాదారుల వివరాలు.. పహానీలోని వివరాలపై పారదర్శకంగా ఎంక్వైయిరీ చేయాలని రాష్ట్ర సిసిఎల్ఎ.. కమిషనర్ లోకేష్ కుమార్ సర్వే సెటిల్మెంట్ కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంతులు ఆయా జిల్లా కలెక్టర్‌లను ఆదేశించారు. జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కొమనపల్లి గ్రామాన్ని పైలట్ ప్రాజెక్ట్ చేపట్టిన (రీసర్వే) పై గురువారం రాష్ట్ర సిసిఎల్ఎ సర్వే సెటిల్మెంట్ కమిషనర్ లోకేష్ కుమార్ హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

## డబుల్ బెడ్‌రూమ్ పెండింగ్ పనులు పూర్తి చేయాలి

- మౌళిక సౌకర్యాలన్నీ కల్పించాలి
- విధుల్లో అధికారులు అలసత్వం వహించద్దు
- పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి
- కలెక్టర్ పమేలా సత్పతి



16వ పేజీలో...

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త: కొత్తపల్లి మండలం చింతకుంటలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మౌలిక వసతులు,అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. పెండింగ్లో ఉన్న పనులన్నీ సత్వరమే పూర్తి చేయాలని సూచించారు. గురువారం కొత్తపల్లి మండలం చింతకుంటలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి పరిశీలించారు. పెండింగ్లో ఉన్న పనులపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.అందుకు గల కారణాలపై ఆరా తీశారు.

# స్కూల్ బస్‌లను తప్పనిసరిగా కండిషన్‌లో ఉంచాలి : ఎస్సై రమేష్

ఓదెల ప్రభాతవార్త:




నిబంధనలు ఉల్లంఘించిన, నిబంధనలకు విరుద్ధంగా విద్యాసంస్థల బస్సులు నడిపితే చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని పోత్కపల్లి ఎస్ఐ దీకొండ రమేష్ తెలిపారు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోత్కపల్లి ఎస్ఐ దీకొండ రమేష్ గురువారం స్కూల్ బస్ లను తనిఖీ చేసి డ్రైవర్లకు అవగాహనా కల్పించారు ఈ సందర్భంగా ఎస్ఐ దీకొండ రమేష్ మాట్లాడుతూ పిల్లలను తీసుకెళ్లే వెహికిల్స్ కు తప్పనిసరిగా కండిషన్ లో ఉంచుకోవాలని,ఫిట్ నెస్, ఇన్సూరెన్స్, పర్మిట్, డ్రైవర్ కు డ్రైవింగ్ లైసెన్స్, ఫైర్ సేఫ్టీ కిట్, ఫస్ట్ ఎయిడ్ కిట్ అన్ని తప్పనిసరిగా ఉండాలని స్కూలు బస్సులను నడిపే డ్రైవర్ తప్పకుండా యూనిఫామ్ వేసుకోవాలి. ఇన్సూరెన్స్, పర్మిట్, అటెండర్ లేని బస్సులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఎటువంటి అనుమతులు, పత్రాలు లేకుండా బస్సులను నిబంధనలకు విరుద్ధంగా విద్యాసంస్థల బస్సులు నడిపితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పాఠశాలలకు విద్యార్థులను తరలించే బస్ లలో పరిమితికి మించి విద్యార్థులను తరలించకూడదని, మద్యం సేవించి వాహనం నడపవద్దని అటువంటి వాహనాలపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.

# నేర నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

## -జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:

జిల్లాలో నేరనియంత్రణకు సమర్థమైన చర్యలు తీసుకోవాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ అన్నారు. గురువారం స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ నేరాల నియంత్రణకు సాంకేతిక ఆధారాలతో కూడిన ఆధునిక పద్ధతులను అమలు చేయాలని, పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్‌డిపిఎస్ చట్టాలపై స్పష్టమైన అవగాహనలతో మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాను నిరోధించడానికి కేసులను దర్యాప్తు చేసి నిందితులకు శిక్షలు పడేలా కృషిచేయాలన్నారు. ఫోక్సో, ఎస్సి,ఎస్టి కేసుల్లో వేగవంతమైన విచారణ చేయాలని, సీసీటివిలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని, రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నియంత్రణలో శాఖల మధ్య సమన్వయం ఉండాలన్నారు. రౌడీ షీటర్లపై ప్రత్యేక నిఘా, రాత్రి/పగలు పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ బెట్టింగ్, లోన్‌యాప్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గంజాయి అక్రమ రవాణా, జూదం, పిడిఎస్ బియ్యం అక్రమ వినియోగం చేస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఇప్పటి నుండే తగిన కార్యాచరణ ప్రారంభించాలన్నారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులకు, సిబ్బందికి ప్రశంస ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ సమావేశంలో డిఎస్పిలు తిరుపతిరావు, కృష్ణకిషోర్, డిసిఆర్‌బి సిఐ సత్యనారాయణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ చంద్రమౌళి, సైబర్‌క్రైమ్ డిఎస్పి శ్రీనివాస్, రూరల్ సిఐ సర్వయ్య, ఎస్సై దీపిక, అడ్మిన్ ఎస్సై ప్రశాంత్, శివ, ఫింగర్‌ప్రింట్ ఎస్సై శివకుమార్, సిసిఎస్ ఇన్‌స్పెక్టర్లు హత్తిరాం, అన్ని పోలీస్‌స్టేషన్‌ల ఎస్‌హెచ్‌వోలు, ఎస్సైలు, ఐటికోర్ టీం, సిబ్బంది పాల్గొన్నారు.

# హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో ఒకటవ తరగతి ఇంగ్లీష్ మీడియం ప్రవేశాల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

2025 26 వ, విద్యా సంవత్సరమునకు గాను అర్హత గల షెడ్యూల్డ్ కులముల బాల బాలికల నుండి హైదరాబాద్ లోని పబ్లిక్ స్కూల్స్ బేగంపేట్ నందు 1 సీటు రామంతాపూర్ నందు 1 సీటు కొరకు 1వ, తరగతి ఇంగ్లీష్ మీడియం నందు ప్రవేశం కొరకు ధరఖాస్తులు కోరబడుచున్నవి విద్యార్థి వయస్సు తేది 2018 జూన్ 1 నుండి 2019 మే 31 మధ్యన జన్మించి ఉండాలి అని తల్లిదండ్రుల వార్షిక ఆదాయము గ్రామీణ ప్రాంతాల వారికి రూ. 1,50,000 పట్టణ ప్రాంతాల వారికి రూ. 2,00,000 లు మించరాదు అని తెలిపారు పుట్టిన తేది ధృవీకరణ పత్రం సంబంధిత తహశీల్దారు మున్సిపాలిటీ నుండి పొంది ఉండాలని ఆదాయం కులము ధృవీకరణ పత్రములు మీసేవ ద్వారా పొందుండాలని రేషన్ కార్డు ఆధార్ కార్డుల జిరాక్సు ప్రతులను జతపరిచి జిరాక్స్ ప్రతులను గెజిటెడ్ అధికారిచే ధ్రువీకరించాలని తెలిపారుదరఖాస్తు ఫారములు జిల్లా షెడ్యూల్డు కులముల అభివృద్ధి అధికారి కార్యాలయము జగిత్యాల నుండి 2025 ఆగస్టు 1 నుండి 2025 ఆగస్టు 8 వరకు కార్యాలయ పని దినములలో పొంది 2 రెండు పాసు పోర్ట్ సైజు ఫోటోలతో జిరాక్స్ ప్రతులు ఒరిజినల్ సర్టిఫికేట్ల తో 2 జతల దరఖాస్తు అదే రోజు సాయంత్రం 500 గంటలవరకు ఫారములు సమర్పించాలని 2025 ఆగస్టు 11 రోజున ఉదయం 11.30 గంటలకు లాటరీ ద్వారా విద్యార్థులను ఎంపిక చేయబడునని తెలిపారు గడువు తర్వాత వచ్చిన అసంపూర్తి గా ఉన్న దరఖాస్తు ఫారములు సంబంధిత సర్టిఫికేట్స్ జిరాక్స్ కాపీలు జత చేయని యెడల అట్టి దరఖాస్తులు తిరస్కరించబడతాయన్నారు

# కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## -స్ట్రీట్ ఫుడ్‌ఫెస్టివల్ ప్రదర్శనను ప్రారంభించిన

## -ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. గురువారం స్థానిక తొర్రూరు బస్టాండ్ ఆవరణలో స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా రకరకాల వంటకాలతో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలిం చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మహిళలకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. మెప్మా వారు పట్టణ పేదరిక నిర్మూలన, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం, మహిళా సంఘాలను బలోపేతం చేయడం వంటి కార్యక్రమాలు చేపడుతూ స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ వంటి కార్యక్రమాల ద్వారా మెప్మా వీధి వ్యాపారులకు, చిన్న వ్యాపారులకు ఆర్థికంగా ఎదగడానికి సహాయపడు తుండడం అభినందనీయం అన్నారు. గత ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ముఖ్యంగా మహిళలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నామని మహిళలకు వడ్డీలేని రుణం, ఉచిత బస్సు ప్రయాణం, అనేక మహిళా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. మన పట్టణం-మన శుభ్రతపై ఆర్.పిలకు ఆదేశాలు జారీ చేశామని మున్సిపాలిటి సిబ్బందితో సమన్వయం చేసుకొని వార్డుల్లో శుభ్రం చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, మెప్మా పిడి విజయ, కాంగ్రెస్ నాయకులు దిలీప్, ప్రవీణ్, ముస్తాఫా, లక్ష్మినారాయణ, చెలమల నారాయణ, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, సింగు రమేష్, ఆర్.పిలు ఉమ, ఎస్.కె జహిరా, మంజుల, రాజేశ్వరి, శ్యామల, అరుణ, ప్రమీల, సుమలత, రహీమున్నీసా, పాషా, వివిధ సంఘాల మహిళలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలకు మరింత చేరువగా సఖి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త

జిల్లా న్యాయసేవా అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి వెంకట మల్లిక సుబ్రమణ్య శర్మ సఖి కేంద్రంలో న్యాయ విజ్ఞాన సదస్సులో పాలొగొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న మహిళను అన్నివిధాలా ఆదుకునే చోటు. గృహహింస, వేధింపులు, దాడులు, ప్రమాదాలకు గురైన మహిళకు తక్షణవైద్యం, న్యాయ, ఆర్థికసాయం అందించే కేంద్రం. ప్రస్తుతం రాష్ట్రంలోని ప్రతి జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న ఈ కేంద్రాలను మహిళలకు మరింత చేరువ చేసే దిశగా రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ కసరత్తు చేస్తోంది అని వివరించారు అలాగే మహిళలకు ఉన్న చట్టాల మీద అవగాహనా కలిపించారు. మహిళలపై దాడులు, అఘాయిత్యాలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ కేంద్రం ద్వారా అందించే సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ న్యాయవాదులు . చంద్ర మోహన్, సతీష్, విజయ్ కృష్ణ, అనురాధ మరియు డిస్ట్రిక్ లీగల్ సర్వీసెస్ సూపరింటెండెంట్ వెంకన్న మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

## -జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు

మహబూబాబాద్ అగ్రికల్చర్,జూలై31,ప్రభాతవార్త:

రైతులకు ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ అధికారి అజ్మీర శ్రీనివాసరావు అన్నారు. గురువారం పట్టణంలోని నర్సింహా ఫెర్టిలైజర్స్, మణికంఠ ఏజెన్సీస్, ఆగ్రోస్ రైతుసేవాకేంద్రం (జామండ్లపల్లి) లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువుల నిల్వలను, స్టాక్ రిజిస్టర్‌లను, ఈపాస్ మిషన్‌లను, స్టాక్‌బోర్డులను వెరిఫై చేశారు. రైతులకు అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్స్‌లను రద్దు చేస్తామన్నారు. ధరల పట్టికను రైతులకు కనిపించే విధంగా ప్రదర్శించాలన్నారు. జిల్లాలో ఎరువులు సరిపడా నిల్వలు కొనసాగుతున్నాయని ఎరువుల కొరత లేదని అన్నారు. ఈ తనిఖీల్లో మండల వ్యవసాయ అధికారి ఎన్.తిరుపతిరెడ్డి తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్‌లో భారీ చేరికలు

బయ్యారం,జూలై31,ప్రభాతవార్త:

బయ్యారం మండలంలోని బాలాజీపేట గ్రామం నుండి 30కుటుంబాలు సింగిల్‌విండో చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే కోరం కనకయ్య పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అని గత ఎన్నికల ముందు ప్రజలకుఇచ్చిన ఆరు గ్యారెంటీలను దశల వారిగా అమలుచేస్తున్నామన్నారు. ప్రజా సంక్షేమాన్ని చూసి ఓర్వలేని ప్రతిపక్ష పార్టీలు అసత్య ఆరోపణలు చేస్తున్నారని వారి మాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు. నూతనంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమల ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్, సీతారామరెడ్డి, భాస్కర్, భిక్షం, జిల్లాపార్టీ ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్, రామునాయక్, కిషన్, సత్తిరెడ్డి, సోమేష్, లక్ష్మి, నిర్మల, వెంకటపతి, నాగేశ్వరరావు, రవి, రాంబాబు, ఉపేందర్, నర్సయ్య, మంగిలాల్, కృష్ణ, ప్రభాకర్, వెంకటేశ్వర్లు, లింగ్య, రమేష్, నాగరాజు, శ్రీను, సుమన్, శ్రీనివాస్‌రెడ్డి, అశోక్, గోపాల్, క్రాంతి, భీముడు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ట్స్ కళాశాల విద్యార్థికి ఢిల్లీ వర్సిటీలో సీటు!

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 31 ప్రభాతవార్త :

హనుమ కొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బిఎ చదువుకున్న ఎల్లబోయిన నవీన్ కుమార్‌కు ఢిల్లీ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో ఎంఏ రాజనీతి శాస్త్రంలో సీటు పొందినట్లు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు. ఈ మేరకు గురువారం కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విద్యార్థిని ప్రిన్సిపాల్ జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ రెహమాన్, రాజనీతి శాస్త్ర విభాగం అధ్యాపకులు విభాగాధిపతి సంజీవ్, డాక్టర్ వీరస్వామి, డాక్టర్ విజయకుమార్ తదితరులు విద్యార్థిని అభినందించారు.

# సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ జయంతి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 31 ప్రభాతవార్త :

ఆగస్టు 10వ తేదీ హైదరాబాద్ రవీంద్రభారతిలో జై గౌడ ఉద్యమం జాతీయ కమిటీ ఆధ్వర్యంలో వట్టికూటి రామారావుగౌడ్ అధ్యక్షతన సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయడం కోసం జిల్లాల వైస్‌గా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా గురువారం వరంగల్ జిల్లా అధ్యక్షులు మార్కరవి గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ పోల్లి కిరణ్ గౌడ్ అధ్యక్షతన ఈరోజు కాకతీయ యూనివర్సిటీ సెకండ్ గేట్ వద్ద జాతీయ అధ్యక్షుల, రాష్ట్ర అధ్యక్షులు చేతులమీదుగా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు మార్కరవిగౌడ్ మాట్లాడుతూ ఆగస్టు 10వ తారీఖు రవీంద్రభారతిలో జరిగే సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను వరంగల్ నుంచి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని పిలుపునిచ్చారు. ఆవిష్కరణ కార్యక్రమంలో వరంగల్ జిల్లా గౌడ సంఘం నాయకులు బొనగాని యాదగిరి గౌడ్, జనగాం శ్రీనివాస్ గౌడ్, అనంతుల రమేష్ గౌడ్, నకిర కంటి మోహన్ గౌడ్, పులి మోహన్ గౌడ్, వినోద్ వెంకన్న గౌడ్, మెరుగు రాజేష్ గౌడ్, కొయ్యడి అంజయ్య గౌడ్, కుమార్ గౌడ్, బొమ్మగాని వెంకటేష్ గౌడ్, చిర్రా రాజేష్ గౌడ్, బండి రాకేష్ గౌడ్, గిరి కత్తుల సాయిబాబాగౌడ్, అన్వేష్, నరేష్, సింహాద్రి, నాగరాజు వెంకటేష్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మండల అధ్యక్షులు శిక్షణ శిబిరం ప్రారంభం

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

భారతీయ జనతా పార్టీ తెలంగాణ మండల అధ్యక్షుల ప్రశిక్షణ శిబిరం వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ఆధ్వర్యంలో స్థానిక వాగ్దేవి ఇంజరింగ్ కళాశాల లో రెండు రోజులు మండల అధ్యక్షుల శిక్షణ తరగతులు ను పి మురళీధర్ రావు జాతీయ నాయకులు గురువారం జ్యోతి ప్రజ్వలన జేసి ప్రారంభించినారు.ఈ శిక్షణ తరగతుల లో మొత్తం ఏడు కాలంశాలు జరుగుతాయి మొదటి కాలంశం పి మురళీధర్ రావు మోదీ సుపరిపాలన పేదల సంక్షేమం కోసం తీసుకున్న ముఖ్య విధానాలు పై శిక్షణ ఇస్తారు. రెండవ కాలంశం ఎన్ రాంచందర్ రావు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు వీరు బిజెపి పార్టీ వికాసం, ఉద్యమాల పై శిక్షణ ఇస్తారు.

# భూ సర్వేలు సక్రమంగా చేయాలి

-పట్టదారుల వివరాలను పారదర్శకంగా ఎంక్వయిరీ చేయాలి
-రెండు రోజుల్లో రిపోర్ట్ అందించాలి
-రాష్ట్ర సిసిఎల్ఎ..కమిషనర్ లోకేష్ కుమార్
-సర్వే సెటిల్మెంట్ కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంతు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

రీ సర్వే చేసిన పట్టాదారుల వివరాలు.. పహానీలోని వివరాలపై పారదర్శకంగా ఎంక్వయిరీ చేయాలని రాష్ట్ర సిసిఎల్ఎ.. కమిషనర్ లోకేష్ కుమార్ సర్వే సెటిల్మెంట్ కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంతు లు ఆయా జిల్లా కలెక్టర్ లను ను ఆదేశించారు. జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కొమనపల్లి గ్రామాన్ని పైలట్ ప్రాజెక్ట్ చేపట్టిన (రీసర్వే) పై గురువారం రాష్ట్ర సిసిఎల్ఎ సర్వే సెటిల్మెంట్ కమిషనర్ లోకేష్ కుమార్ హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జగిత్యాల కలెక్టరేట్ నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ), బీ ఎస్ లత ఆర్డీవో మధుసూదన్, ఏడి ఎస్ !! ఎల్ ఆర్ ఎస్ బీర్పూర్ తహసీల్దార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. అధికారులకు పలు, సూచనలు సలహాలు అందజేశారు. బీర్పూర్ మండలం కొమనపల్లి గ్రామాన్ని పైలట్ ప్రాజెక్ట్ కింద (రీసర్వే)కు సంబంధించి తీసుకున్నామని తెలిపారు. రీ సర్వే చేసిన పట్టాదారుల వివరాలు.. పహానీలోని వివరాలు ఎంక్వైరీ చేసి 2 రోజుల్లో రిపోర్ట్ సమర్పించాలని జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేశారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా రెవెన్యూ. సర్వే సిబ్బందికి ఫీల్డ్ వెళ్ళి విచారణ జరిపి రిపోర్టు సమర్పించాలని సూచించారు. భూ సమస్యల పరిష్కారానికి సంబంధించి అధికారులు పూర్తి పారదర్శకంగా.. చట్టం ప్రకారం.. నిబంధనల మేరకు వ్యవహరించాలని కమిషనర్ పేర్కొన్నారు. ఎక్కడా నిరక్ష ్యం వహించినా అధికారులదే పూర్తి బాధ్యత అని.. ఇందుకు బాధ్యతయుతంగా పనిచేయాలని కమిషనర్ ఆదేశించారు. నిరక్ష ్యం వహించినట్టు తెలిస్తే చర్యలు తప్పవని కమిషనర్ పేర్కొన్నారు.




## చోరీకి గురైన వ్యవసాయ విద్యుత్ మోటారు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త

జగిత్యాల మండలం రూరల్ తిప్పన్నపేటలో బోగు లింగన్న అనే రైతుకు చెందిన విద్యుత్ మోటార్ ను గుర్తు తెలియని వ్యక్తులు గురువారం తెల్లవారుజామున ఎత్తుకెళ్లారు నారు వేసిన వ్యవసాయ భూమిలో పంటకు నీరు అందించే సమయంలో విద్యుత్ మోటారు ఎత్తుకెళ్లడంతో పొలానికి నీరు పట్టే పరిస్థితి లేదని కొత్త విద్యుత్ మోటారు కొనుగోలు చేసే స్థోమత కూడా లేదని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశాడు గతంలో కూడా విద్యుత్ మోటార్లు దొంగలించబడ్డాయని వ్యవసాయ విద్యుత్ మోటార్లకు కాపలాగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది అని రైతులు ఆవేదన చెందుతున్నారు

## బిల్లులు ఇప్పించాలని కలెక్టర్‌కు వినతి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;

మనఊరు మనబడి కార్యక్రమంతో పనిచేసినవారికి తక్షణమే బిల్లులు పెంచాలని గురువారం జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు. జగిత్యాల జిల్లా వ్యాప్తంగా పెండింగ్ ఉన్నటువంటి మన ఊరు మనబడి కార్యక్రమంలో పనిచేసిన వారందరికీ అన్ని డిపార్ట్ మెంట్ల లో పని చేసిన వారందరూ పెట్టన పెట్టుబడులకు వడ్డీలు కట్టలేక బాధపడుతు న్నామని పెట్టిన పెట్టుబడి రాక ఇబ్బందుల ఎదుర్కొంటున్నామని తెలిపారు కొన్ని రోజుల క్రితం పాత అంజన్న చిన్న కాంట్రాక్టర్ ధర్మపురిలో జడ్పీహెచ్ఎస్ లో పనిచేసి బిల్లులు రాక మనస్థాపం చెంది మరణించాడని జిల్లా వ్యాప్తంగా పాఠశాలల అభివద్ధి కొరకు పేద విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని విద్యాకమీటి ఛైర్మెన్లుగా ప్రజా ప్రతినిధులుగా కాంట్రాక్టర్లమైన మేము రెండు సంవత్సరాల నుండి పెట్టుబడులు పెట్టి ఎలాంటి ప్రభుత్వం నుండి డబ్బులు రాకుండా అవస్త పాలవుతున్నామని గతంలో కూడా ప్రజావాణిలో వ్యక్తిగతంగా దరఖాస్తు చేసుకున్నామని జిల్లా కలెక్టర్ తమయందు దయతలచి అగష్టు 10వ తేది లోపు మా అందరికి ప్రభుత్వం నుండి డబ్బులు ఇప్పించాలని లేనియెడల అగష్టు 15 స్వాతంత్ర దినోత్సవం నాడు జిల్లా వ్యాప్తంగా పనిచేసిన అన్ని పాఠశాలలకు కుటుంబ సభ్యులతో సహా నిరసన చేపడుతామని తెలిపారు.

## ట్రాఫిక్ కానిస్టేబుల్ విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు నమోదు

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

రామగుండం ట్రాఫిక్ కానిస్టేబుల్ విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై గోదావరిఖని వన్‌టౌన్‌లో కేసు నమోదయ్యిందని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి.రాజేశ్వర్ తెలిపారు. ఈ నెల 30న రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోదావరిఖని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ట్రాఫిక్ కానిస్టేబుల్ విధులు నిర్వహిస్తుండగా విధుల్లో భాగంగా హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులను కెమెరాతో ఫోటోలు తీస్తుండగా నడుచుకుంటూ వెళ్తున్న గోదావరిఖని పవర్ హౌస్ కాలనీకి చెందిన అనుమాల మనోజ్ కుమార్ కానిస్టేబుల్ విధులకు ఆటంకం కలిగిస్తూ దురుసుగా ప్రవర్తిస్తూ ఇష్టం వచ్చినట్టు బూతులు తిడుతూ ఇంకోసారి ఫోటోలు తీయద్దని బెదిరించారని తనకు తెలియజేశారని, ట్రాఫిక్ కానిస్టేబుల్‌ను వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌కి వెళ్లి ఫిర్యాదు చేయమని సూచించగా, కానిస్టేబుల్ ఫిర్యాదు మేరకు వన్ టౌన్ ఎస్ఐ భూమేష్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు. ఎవరైనా ట్రాఫిక్ పోలీసులపై దురుసుగా ప్రవర్తించిన యెడల వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఆగస్టు 6న దివ్యాంగుల మహా గర్జనకు జగిత్యాలకు రానున్న మందకృష్ణ

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండల రూరల్ లక్షీ ్మపూర్ గ్రామంలో గురువారం రోజున ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ పొడేటి సునీల్ కో ఇన్చార్జ్ నల్వాల లక్ష ్మణ్ ఆధ్వర్యంలో పెన్షన్ దారులు దివ్యాంగులు వృద్ధులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ దారులు అందరికీ ఎన్నికల సమయంలో పెన్షన్లు పెంచుతానుని హామీ ఇచ్చిందని హామీ ఇచ్చి ఇప్పటివరకు పెంచకపోవడాన్ని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఆగస్టు 13న చలో హైదరాబాద్ దివ్యాంగుల మహాగర్జన విజయవంతం చేయడంలో భాగంగా ఆగస్టు 6న జగిత్యాల ఎల్ జి గార్డెన్ లో దివ్యాంగుల మహా గర్జన నిర్వహించడం జరుగుతుందని ఈ సభకు మందకృష్ణ మాదిగ వస్తున్నారని ఈ సభను వృద్ధులు వికలాంగులు ఒంటరి మహిళలు ఇతర పెన్షన్ దారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నక్క సతీష్ పెన్షన్ దారులు వృద్ధులు వికలాంగులు ఒంటరి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## క్యూబాకు అండగా నిలబడదాం

సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు

పెద్దపల్లి, ప్రభాతవార్త:




అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా... క్యూబాకు అండగా నిలబడదామని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు పిలుపునిచ్చారు. పెద్దపల్లి శాంతి నగర్‌లోని సిఐటియు కార్యాల యంలో జిల్లా అధ్యక్షుడు వేల్పుల కుమారస్వామి అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడుగడుగునా నిర్బంధాన్ని ప్రయోగిస్తూ, క్యూబాను ఆర్థిక దిగ్బంధనంలోకి నెట్టిన అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, క్యూబాకు సంఘీభావంగా ఆగస్టు 1 నుండి 10 వరకు జరిగే సంఘీభావ కార్యక్రమాల్లో జిల్లాలోని అన్ని రంగాల ఉద్యోగ, కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.బిక్షపతి, ఎం.రామాచారి, సహాయ కార్యదర్శులు జి. జ్యోతి, సిపెల్లి రవీందర్, సిహెచ్.అరవింద్, నాయకులు వి.నాగమణి, ఎస్.వెంకటస్వామి, ఉల్లి మొగిలి, భూమయ్య, జి.లక్ష్మారెడ్డి, బూడిద గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## వృద్ధురాలు మెడలో నుండి పుస్తెలు తాడు చోరీ

◆ పెన్షన్ డబ్బులు ఇస్తానని చెప్పి చోరీకి పాల్పడిన వైనం

ధర్మపురి ప్రభాతవార్త



పెన్షన్ డబ్బులు ఇస్తానని మాయమాటలు చెప్పి ఓ వృద్ధురాలు మెడలో నుండి గుర్తుతెలియని దుండగుడు పుస్తెలు తాడు చోరీకి పాల్పడిన సంఘటన ధర్మపురి పట్టణంలో గురువారం చోటుచేసుకుంది. బాధితురాలు పోశవ్వ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ధర్మపురి మండలం, నేరెళ్ల గ్రామానికి చెందిన అయ్యోరి పోశవ్వ గోదావరి స్నానం కోసమని మధ్యాహ్నం వేలలో తమ ఊరి నుండి ఆర్ టి సి బస్సులో ధర్మపురికి వచ్చింది. అదే బస్సులో గుర్తు తెలియని దుండగుడు ప్రయాణించి ధర్మపురిలో దిగాడు. వృద్ధురాలు వెంట నడుస్తూ మార్కెట్ సమీపాన మాట కలిపాడు. ఆసరా పెన్షన్ తీసుకున్నావా అని అడుగుతూ, ఈ రోజే చివరి తేది అని ,తాను నేరెళ్ల గ్రామ గ్రామపంచాయతీ కార్యదర్శి అని చెప్పాడు. తన వెంట వస్తే పెన్షన్ ఇస్తానని మాయమాటలు చెప్పి ఆమెను ఆంగ్లో వేదిక్ పాఠశాల వీధి సైడ్ తీసుకువచ్చాడు. వీధిలోని ఓ ఇంటి ముందు కూర్చోమని చెప్పి , మరొకరికి పెన్షన్ పంపిణీ చేయాల్సి ఉందని, తన పుస్తెలు తాడు ఇస్తే ఆమె మెడలో వేసి ఫోటో తీసుకొని తిరిగి తీసుకు వస్తానని చెప్పాడు. ఆమె మాటలు నమ్మిన వృద్ధురాలు పుస్తెలు తాడు ఆమెకు ఇచ్చింది. సదరు దుండగుడు తిరిగి రాకపోవడంతో కొంత సమయం ఆందోళనతో అతనికోసం వెతికింది. మోసపోయానని గమనించి స్థానికులకు తెలపడంతో వారు పోలీసుల దృష్టికి తీసుకువచ్చారు. స్థానిక సి ఐ రాం నర్సింహారెడ్డి , ఎస్సై రవీందర్ లు సంఘటన స్థలం వద్దకు చేరుకొని వృద్ధురాలు నుండి జరిగిన సంఘటన గురించి అడిగి తెలుసుకొని,సి సి కెమెరాల నుండి సమాచారాన్ని సేకరిస్తున్నారు. నిందితుడిని త్వరలో పట్టుకుంటామని సి ఐ పేర్కొన్నారు.

## హుండీ దొంగతనం కేసులో నిందితుడికి 3 ఏళ్లు జైలు శిక్ష

ధర్మపురి, ప్రభాతవార్త:

ధర్మపురి మండలం, నేరెళ్ల గ్రామ సమీపాన గల సాంబ శివుడి ఆలయంలో కొన్ని నెలల క్రితం హుండీ చోరికి పాల్పడిన కేసులో నిందితుడైన ఉబ్బిడి శేఖర్ కు 3 ఏళ్లు జైలు శిక్షతోపాటు రూ. 1 వెయ్యి జరిమానా విధిస్తూ ధర్మపురి కోర్ట్ న్యాయమూర్తి జానకి గురువారం తీర్పునిచ్చారు. దేవాలయంలో మార్చి 04, 2025 రోజున హుండీ చోరికి పాల్పడి,సి సి కెమెరాలు ధ్వంసం చేయగా ఎస్సై ఉదయ్ కుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు నిర్వహించారు. తదుపరి విచారణలో నిదితుడు శేఖర్ గా నిర్ధారించి కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టడంతో నిందుడికి జైలు శిక్షతో పాటు రూ . 1 వెయ్యి నగదును జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.

## హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లలో ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

2025-26 విద్యా సంవత్సరానికి హైదరాబాద్‌లోని బేగంపేట, రామంతా పూర్ పబ్లిక్ స్కూల్లలో 1వ తరగతి(ఇంగ్లీష్ మీడియం)లో ప్రవేశం కొరకు జిల్లాలోని ఎస్సీ విద్యార్థినీ, విద్యార్థులు ఆగస్టు 08 లోగా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాకు చెందిన ఎస్సీ విద్యార్థిని, విద్యార్థులకు మొత్తము (2) సీట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. అభ్యర్థి 2018 జూన్ 1 నుండి 2019 మే 31 మధ్యలో జన్మించి ఉండాలని, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం అర్బన్ ప్రాంతంలో రెండు లక్షలు, రూరల్ ప్రాంతంలో ఒక లక్షా 50 వేల లోపు ఉండాలని, ధృవీకరణ పత్రాలు ఆదాయం, కులం, బర్త్, స్టడీ సర్టిఫికెట్, పాస్ పోర్ట్ 2 సైజ్ ఫోటోలను జత చేసి పూర్తి చేసిన దరఖాస్తులను జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలని, ఆగస్టు 10 న లాటరీ పద్ధతిలో సీట్ల కేటాయింపు ఉంటుందని, ఇతర వివరాలకు పెద్దపెల్లి కలెక్టరేట్ లోని జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యాలయం నందు సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ఇందిరమ్మ ఇల్లు సందర్శన

భీమారం, ప్రభాతవార్త :



భీమారం మండలం గోవిందారం గ్రామంలో స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇందిరమ్మ ఇల్లు సందర్శించారు. ఈ సందర్భంగా లబ్దిదారులతో మాట్లా డుతూ పనులు వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే లబ్ది దారులు ఇందిరమ్మ ఇల్లు రావడం చాలా సంతోషం ఉందన్నారు. ఇందిరమ్మ ఇల్లు వచ్చినందుకు లబ్దిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి,స్థానిక కాంగ్రెస్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

భీమారం, ప్రభాతవార్త :



వేములవాడ శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారి ఆదేశాల మేరకు టీపీసీసీ గల్ఫ్ కాంగ్రెస్ అధ్యక్షులు, భీమారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో భీమారం మండలంలోని గోవిందారం గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన దువ్వస నర్సు రూ. 27వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును స్థానిక నాయకులతో కలిసి భీమారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు తోకల నర్సయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు నల్లపు శేఖర్, సీనియర్ నాయకులు పుల్లూరి దేవయ్య, ప్యాట వెంకటేష్, బింగి స్వామి, తోట అనిల్, కుంట వెంకటేష్, లింగాల తిరుపతి, ప్యాట నరహరి , ఉరుమట్ల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల కోర్టు జడ్జి నారం అరుణ్ కుమార్, ఏపీపీ ప్రణయ్ లకు సన్మానం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర న్యాయమూర్తుల సంఘం ఎన్నికలు ఇటీవల హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించబడగా, కోరుట్ల కోర్టు ఇంచార్జి జడ్జి నారం అరుణ్ కుమార్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా గెలుపొందారు. తెలంగాణ రాష్ట్ర అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ల సంఘం ఎన్నికల్లో, కోరుట్ల కోర్టు ఇంచార్జి ఏపీపీ ప్రణయ్ జాయింట్ సెక్రటరీగా గెలుపొందారు. ఈ సందర్భంగా కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం ఇరువురు అధికారులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి నారం అరుణ్ కుమార్ మాట్లాడుతూ "న్యాయవ్యవస్థ పట్ల నాలో ఉన్న నిబద్ధతను గుర్తించి అప్పజెప్పిన ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించడంతో పాటుగా, న్యాయసేవల అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొంపల్లి సురేష్, ఖజానాదారు ప్రేమ్, స్పోర్ట్స్ సెక్రటరీ సుతారి నవీన్ కుమార్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు కడకుంట్ల సదాశివరాజు, గోనే సదానంద్ నేత, జూనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఊరడి నరేందర్, లైబ్రరీ సెక్రటరీ మరిపల్లి గంగాధర్ సీనియర్ న్యాయవాదులు ముబీన్ పాషా, బోయిని సత్యనారాయణ, తోకల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఏపీఎంకు సన్మానం

మేడిపల్లి/ప్రభాతవార్త :



మండలంలో గత పది సంవత్సరాలుగా సెర్ప్ డి ఆర్ డి ఏ లో ఐకెపి ఎపిఎం గా విధులు నిర్వహించిన గట్ల అశోక్ ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఏపీఎం ల బదిలీలో భాగంగా మెట్పల్లి మండలానికి బదిలీ అయ్యాడు. మేడిపల్లి మండలం నుండి రిలీవ్ అవుతున్న సందర్భంగా మండల సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో మండల సమైక్య పాలకవర్గ సభ్యులు, సీసీలు, అన్ని గ్రామ సంఘాల వివోఏలు పలికారు. అనంతరం బదిలీపై వెళ్తున్న ఏపీఎం అశోక్, బదిలీపై వచ్చిన శంకర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్, డైరెక్టర్ గడ్డం శ్రీనివాస్, చేపూరి నాగరాజులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి, భీమారం మండలాల ఎంపీడీవోలు పద్మావతి, నీరజ,మండల పరిషత్ సూపరిండెంట్ కయ్యూం, ఉపాధి హామీ ఎపిఒ నవీన్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సరోజ, మండల సమైక్య కార్యదర్శి మాలతి, కోశాధికారి వనజ, భీమారం మండల ఇన్చార్జి ఎపిఎం రత్నాకర్, సీసీలు శ్రీనివాస్, రాజు, రాజేశ్వరి, అకౌంటెంట్ రాధ, ఆపరేటర్ అక్షయ్, అన్ని గ్రామ సంఘాల వివోఏలు పాల్గొన్నారు.

## కోరుట్ల పట్టణంలో ప్లాస్టిక్ నిషేధం

కోరుట్ల, ప్రభాతవార్త :



కమిషనర్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ హైదరాబాద్ ఆదేశాల ప్రకారం ఆగస్టు 1 నుండి కోరుట్ల పట్టణంలో 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ కవర్లను సింగిల్ యూస్ ప్లాస్టిక్, ఇతర ప్లాస్టిక్ వస్తువులను వినియోగించుట నిషేధించినట్లు కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిషేధిత ప్లాస్టిక్ విని యోగించిన దుకాణములపై రూ.5వేల నుండి రూ.25 వేల వరకు జరిమానా విధించడంతో పాటు చట్ట పరమైన చర్యలు తీసుకోబడతా యన్నారు.అకోరుట్ల పట్టములోని మహిళ సంఘ సభ్యులు కూడా పూర్తిగా ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి బట్ట సంచులు వినియోగిస్తున్నారని, ప్లాస్టిక్ వాడకం నిషేధంపై పట్టణ ప్రజలు, వ్యాపారస్తులు అందరూ సహకరించి కోరుట్ల పట్టణాన్ని స్వచ్ఛ కోరుట్లగా మార్చేందుకు సహకరించగలరని కోరారు.

## వర్షాకాలం వ్యాదులు రాకుండా ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

మేడిపల్లి, ప్రభాతవార్త :



వర్షాకాలంలో వ్యాదులు రాకుండా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలం లోని కట్లకుంట గ్రామంలో జ్వరాలపై సర్వే నిర్వహించారు. పాత కుండలు,మురుగు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ఆలా నిల్వ వున్నచోట దోమలు వృద్ధి చెంది అనేక రోగాలకు దారి తీస్తాయన్నారు.. ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించారు.. ఈ కార్యక్రమం లో సిబ్బంది గిరిధర్, రమేష్, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.




## ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు సందర్శించిన కోరుట్ల ఎమ్మెల్యే

డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



**కోరుట్ల, ప్రభాతవార్త :** కోరుట్ల లోని పాలిటెక్నిక్ కళాశాలను కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ గురువారం సందర్శించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే గత ప్రభుత్వం ఉన్న సమయంలో విద్యార్థులను హైదరాబాద్ లో గల టీ హబ్,విహబ్ సందర్శనకు తీసుకెళ్లామని, ఇప్పుడు కూడా ఆగస్ట్14వ తేదీ రోజు హైదరాబాద్ టిహబ్ విసిట్ కు మెట్ పల్లి, కోరుట్ల డిగ్రీ కాలేజ్ ల నుండి వందమంది విద్యార్థులను సందర్శన తీసుకు వెళ్తున్నామన్నారు. పాలి టెక్నిక్ కళాశాలను సందర్శించి విద్యార్థులు మాట్లాడి, ఉన్నత చదువులు చదివి భవిష్యత్తులో రాణించాలని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. విద్యార్థులకు బస్సు ఆపకపోవడంతో వారు ఎమ్మెల్యే గారికి వివరించగా జగిత్యాల ఆర్ఎం గారితో మాట్లాడి అక్కడ బస్సు ఆపి విద్యార్థులకు సహకరించాలని తెలిపారు.కళాశాల ప్రాంగణంలో చిన్నచిన్న పిచ్చిమొక్కలు చెట్లుఉండగా వాటిని తొలగించాలని శానిటరీ ఇన్స్పెక్టర్ తో తెలిపారు. కళాశాల ప్రాంగణంలో మద్యం సేవిస్తున్నారని విద్యార్థులు తెలియ జేయగా కోరుట్ల ఎస్ఐ తో మాట్లాడి పెట్రోలింగ్ నిర్వహించాలని కోరారు..

## పౌరహక్కుల ప్రాముఖ్యత గురించి అవగాహన సదస్సు



**మేడిపల్లి, ప్రభాతవార్త :** మేడిపల్లి మండలంలోని పోరుమల్ల గ్రామంలోపౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. పౌర హక్కుల దినోత్సవ ప్రాముఖ్యత, ప్రభుత్వం పెద్దలు కులాలకు, విద్యార్థులకు అందించే పథకాలపై వివ రించారు. ఈ కార్య క్రమంలో తహసీల్దార్ పి. మునిందర్,ఆర్.ఐ ప్రవీణ్, కార్యదర్శి ప్రశాంత్, ఏ. ఎస్. డబ్ల్యూ. శ్రీనివాస్, కానిస్టేబుల్ ఎం. సత్తయ్య ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతు సంఘం ఇల్లందకుంట మండల కమిటి ఎన్నిక

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** ఇల్లందకుంట మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాములు ఆధ్వర్యంలో గురువారం తెలంగాణ రైతు సంఘం ఇల్లందకుంట మండల కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాములు మాట్లాడుతూ ఇల్లందకుంట మండలంలోని వివిధ గ్రామాల రైతంగం ఎదుర్కొంటున్న సమస్యలపై అధ్యయనం చేసి పరిష్కార దిశగా నిరంతరం పోరాటం చేసే విధంగా నూతన మండల కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినదని అన్నారు. మండల అధ్యక్షుడిగా జవాజి అనిల్, ప్రధాన కార్యదర్శిగా తిప్పరపోయిన శ్రీకాంత్, సహాయ కార్యదర్శిగా చింతల కౌశిక్, ఉపాధ్యక్షులుగా ఉజ్జోతుల రవి, కుమార్, రమేష్, కమిటి సభ్యులుగా వెంకటేశ్వర్లు, తిరుపతి, ప్రశాంత్, సురేష్, రాజు, ఓదెలు ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఆయన తెలిపారు.

# ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలి

**◉ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి**

**◉జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండల రూరల్ కల్లెడ గ్రామం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం రోజున జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం సీజనల్ వ్యాధులు పై అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు డెంగ్యూ మలేరియా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవసరమైన మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలని పేర్కొన్నారు ఆరోగ్య కేంద్రం చుట్టుపక్కల ఖాళీ ప్లేస్ ఆవరణంలో పిచ్చి మొక్కలు ముళ్ల చెట్లు తొలగించి వెంటనే శానిటేషన్ చేపించాలని పేషంట్ల గదులలో శుభ్రంగా ఉండేలా చూడాలని పరిసరాల పరిశుభ్రత పాటించాలని అధికారులకు సూచించారు ఓ.పి సేవలు రికార్డ్స్ ల్యాబ్ రికార్డ్స్ మెడికల్ ఫార్మసి రిజిస్టర్ పరిశీలించి డాక్టర్లు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని ఆదేశించారు ఆసుపత్రిలో వైద్య



సేవలను గురించి నేరుగా పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు కలెక్టర్ వెంట జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, డి ఎం హెచ్ ఓ డాక్టర్ ప్రమోద్ కుమార్, కల్లెడ పిహెచ్ సెంటర్ డాక్టర్ సౌజన్య సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారుల సేవలు స్ఫూర్తివంతం

**◆ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

విధి నిర్వహణలో అందరి మన్ననలు అందుకొని పదవీ విరమణ పొందుతున్న ఏ.ఎస్.ఐ చంద్రయ్య, హెడ్ కానిస్టేబుల్ ఎం డి అహ్మద్ పాషా లను ని శాలువా,పులమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేసిన ఎస్పీ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో గురువారం జరిగిన పదవీ విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన ఎస్పీ అశోక్ కుమార్.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు. ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని అన్నారు. విజయవంతంగా సర్వీస్ పూర్తి చేసిన అధికారుల సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని చెప్పారు. సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సేవను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన



వ్యక్తిత్వానికి కాదు అని అన్నారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షి నారు.అనంతరం పదవి విరమణ పొందిన ఏ.ఎస్.ఐ చంద్రయ్య, హెడ్ కానిస్టేబుల్ అహ్మద్ పాషాలను పోలీసు వాహనంలో ఎక్కించి పోలీస్ బ్యాండ్‌తో ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ కిరణ్ కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# సౌకర్యాల లేమితో కొండగట్టు ప్రాంగణం

-ఇరువైపులా చెట్లపొదలతో మెట్ల మార్గం

-శ్రావణమాసంలో సౌకర్యాల లేమితో భక్తులు

-భక్తుల అసౌకర్యాలపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన అక్క పెల్లి రవీందర్

కొడిమ్యాల, ప్రభాతవార్త:

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానం లో శ్రావణమాసం సందర్భంగా స్వామివారి దర్శనానికి నిత్యం వచ్చే భక్తులకి తీవ్ర అసౌకర్యాలు దర్శనమిస్తున్నాయని కొడిమ్యాల మండలం బిజెపి మాజీ అధ్యక్షులు, జగిత్యాల జిల్లా ఆర్టిఐ అధ్యక్షులు అక్క పెల్లి రవీందర్ గురువారం రోజున జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. సామాన్య భక్తులు తమ మొక్కులు తీర్చుకోవడానికి కొండగట్టుకు వస్తే ఎన్నో సమస్యలతో ఇబ్బంది పడాల్సి వస్తుందని, మెట్ల మార్గం ద్వారా స్వామి వారిని దర్శించుకోవాలనే భక్తులకి మెట్ల మార్గంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని చుట్టూ చెట్ల పొదలతో అపరిశుభ్రంగా ఉండడంతో భక్తులు ఆందోళన చెందుతున్నారని ఫిర్యాదులో తెలిపారు. గతంలో మంత్రులు, ఎమ్మెల్యేలు మెట్ల మార్గ అభివృద్ధి కోసం ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోలేదని ఆయన అన్నారు. శ్రావణమాసం సందర్భంగా వచ్చే భక్తులు తీవ్ర సౌకర్యాలతో అవస్థలు పడుతున్నారని, కోనేరులో పరిశుభ్రత



పాటించకపోవడం పరిసర ప్రాంతాల్లో బ్లీచింగ్ చేయకపోవడం తో దుర్గంధము, దోమల వ్యాప్తి జరుగుతుందని, రాత్రి వేళలో సన్నిధిలో నిద్రించే వారికి వసతులు లేవని అంతేకాకుండా ఆలయ ప్రాంతంలో అధిక రేట్లతో విక్రయాలు జరుగుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని ఫిర్యాదులో తెలిపినట్లు అన్నారు. సామాన్య భక్తులకు స్వామివారి దర్శనానికి అసౌకర్యం కలుగుతుందని, శ్రావణమాసం సందర్భంగా కొండపైకి మరిన్ని బస్సులు నడిపించి సౌకర్యాలు మెరుగు పరచాలని, ఇట్టి విషయాలను అధికారులు అధికారులు పరిశీలించి తగిన చర్యలు తీసుకుని సమస్యలు పరిష్కరించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయ ఏవో అఖిల్ కు ఫిర్యాదు చేసినట్లు రవీందర్ తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ

**-పరిశీలించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

సారంగాపూర్ ప్రభాత వార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా చేపట్టిన ఇందిరమ్మళ్ల పథకంలో మంజూరైన లబ్దిదారులతో కలిసి నిర్మాణల భూమిపూజ చేస్తున్న స్థలాల ను మాజీ మంత్రి జీవన్ రెడ్డి పరిశీలించారు. మండలంలోని కోనాపూర్ గ్రామము ్ల గురువారం పార్టీ నాయకులతో కలిసి ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ చేస్తున్న స్థలాలను పరిశీలించారు. తర్వాత మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతు సకాలంలో ఇళ్లు పూర్తి చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న




రూ. 5 లక్షల ఆర్థిక సాయం పొందాలని కోరారు ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు మాజీసర్పంచ్ ఆకుల జమున రాజారెడ్డి,గట్ల వెంకటేష్,బాల్యాల రాజేశం, పంగ జనార్దన్,తదితరులు పాల్గొన్నారు

# శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

శ్రీశైలం మల్లికార్జున స్వామి వారిని జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు



# జగిత్యాల వార్త



# రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్‌కు ఆత్మీయ సన్మానం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



కరీంనగర్ ఇంటలిజెన్స్ అడిషనల్ ఎస్పీ గౌస్ బాబా బుధవారం పదవి విరమణ పొందారు. ఈ మేరకు కరీంనగర్ లో జరిగిన ఒక కార్యక్రమంలో పలువురు జగిత్యాల జిల్లాకు చెందిన ఇంటలిజెన్స్ విభాగంలో పని చేసే అధికారులు, సిబ్బంది పాల్గొని గౌస్ బాబాను ను ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఇంటలిజెన్స్ అధికారి గౌస్ బాబా జగిత్యాల డిఎస్పీగా పని చేసిన సమయంలో ఆయన అందరితో కలుపుగోలుగా ఉండేవారని, వారి సేవలను కొనియాడారు.కార్యక్రమంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లాల ఇంటెలిజెన్సీ విభాగం జోనల్ ఇన్స్పెక్టర్ బాణాల రాజేందర్, ఎస్సై వెంకన్న, జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ వావిలాల గంగాధర్,ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది వెంకటేశ్వర్లు, రియాజ్, ఫీల్డ్ అధికారులు రషీద్, రాము,శ్రీధర్ రావు, కొమురయ్య, హోంగార్డులు సంపత్, తిరుపతి తదితరులు పాల్గొని అడిషనల్ ఎస్పీ గౌస్ బాబాకు పుష్ప గుచ్చం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు.

# ఎమ్మెల్సీ రమణ తనయుని నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



హైదరాబాద్ శివారులోని హోటల్ మ్యారియట్ లో గురువారం ఎమ్మెల్సీ ఎల్. రమణ కుమారుడి నిశ్చితార్థ వేడుక జరిగింది. ఈ వేడుక సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి జీవన్ రెడ్డి హైదరాబాద్ లోని ఎమ్మెల్సీ రమణ నివాసంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. స్థానిక నాయకులు ఎలగందుల చంద్ర శేఖర్, ఏసీఎస్ రాజు పలువురు కూడా వేడుకలో పాల్గొన్నారు.

# పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ పొరండ్ల గురువారం రోజున ప్రైమరీ స్కూల్ హెచ్ ఎం రా రెడ్డి పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు నాయకులు మహేష్ లింగన్న శ్రీను పవన్ రాము చెందు తదితరులు ఉన్నారు

# ఎమ్మెల్సీ రమణ తనయుడు నిశ్చితార్థ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎమ్మెల్సీ రమణ కుమారుడు కార్తీక్ నిశ్చితార్థ వేడుకకు జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ,ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై శుభాకాంక్షలు తెలిపారు.



# ప్రభుత్వ విద్యా,వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**-కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్**

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



ప్రజలు ప్రభుత్వ విద్య, వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు.మండలంలోని వెల్లుల్ల గ్రామ రైతు వేదికలో గురువారం సబ్ కలెక్టర్ బి.ఎస్ లత తో కలిసి మెట్ పల్లి మండలానికి సంబంధించిన రేషన్ కార్డ్ లను ఎమ్మెల్యే సంజయ్ పంపిణీ చేశారు.మెటుపల్లి మండలానికి 1870,పట్టణానికి 2370 నూతన రేషన్ కార్డులు రాగా..పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ఈసందర్భంగా కోరుట్ల



ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ..బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రస్తుతం అమలవుతున్నాయని,అప్పుడే ప్రభుత్వ పాఠశాలల్లో,ఆసుపత్రుల్లో మెరుగైన వసతులు కల్పించడం జరిగిందని,ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రజలకు సేవ చేయాలనే దృక్పథంతో రాజకీయాల్లోకి వచ్చానని,ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.ఈకార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస్,తహసీల్దార్ నీత,ఏ ఎం సి చైర్మన్ కూన గోవర్ధన్,విశాల సహకార సంఘం అధ్యక్షుడు కొమిరెడ్డి తిరుపతి,బీఆర్ఎస్ నాయకులు మారు సాయిరెడ్డి,నల్ల తిరుపతి రెడ్డి,గడ్డం రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు నానో యూరియా వైపు మొగ్గు చూపించాలి

**◆ వ్యవసాయ అధికారి రాజ్ కుమార్**

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :

రైతులు నానో యూరియా వాడకం పట్ల మొగ్గు చూపించాలని మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ సూచించారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో క్షేత్రస్థాయిలో నానో యూరియా వినియోగం పట్ల అవగాహన కల్పించారు. ఈ రోజుల్లో ఖరీదైన ఎరువులు, అధిక ఉత్పత్తి ఖర్చులు రైతులను ఆర్థికంగా ఒత్తిడికి గురిచేస్తున్నాయాని వివరించారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఇఫ్కో ద్వారా తీసుకొచ్చిన నానో యూరియా రైతులకు ఒక కొత్త ఆశాకిరణంగా నిలుస్తోంది అని అన్నారు. నానో యూరియా అంటే ఏమిటి, నానో యూరియా అనేది పరంపరాగత గ్రాన్యూలర్ యూరియాకు ప్రత్యామ్నాయంగా అభివృద్ధి చేసిన ద్రవ రూపంలోని ఎరువు. దీనిలో నత్రజని అణువులను నానో స్థాయిలో తయారు చేసి ద్రవంగా ఉంచుతారు. దీని కారణంగా పంటలు వాటిని త్వరగా సమర్థంగా గ్రహించగలవు. సాధారణ యూరియా కంటే ఎక్కువ ప్రభావం. (500 )మిల్లీ లీటర్ల నానో యూరియా బాటిల్, 45 కిలోల గ్రాన్యూలర్ యూరియాకు సమానంగా పనిచేస్తుంది.మట్టిలో నత్రజని నష్టం తగ్గుతుంది. ఇది సాధారణ యూరియా లాగా నేల ద్వారా వృథా కాకుండా,



మొక్కపైభాగాన పిచికారీ చేయడం వల్ల నేరుగా ఆకుల ద్వారా పంట గ్రహిస్తుంది. పర్యావరణానికి హానికరం కాదు నానో టెక్నాలజీ కారణంగా ఇది మట్టి, నీటి నాణ్యతను చెడగొట్టదు. ముడి ఖర్చులు తగ్గిస్తుంది రైతులకు మితమైన ఖర్చుతో ఎక్కువ లాభం పొందే అవకాశం ఉంటుంది అని వివరించారు. పంటలకు రెండుసార్లు స్ప్రే చేయాలి. మొదటి దశలో: 3035 రోజులకు, రెండవ దశలో: 5055 రోజులకు.ఈ కార్యక్రమం లో ఏఈఓ వినోద్, రైతులు, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీ నిధుల మంజూరుకై వినతిపత్రం అందించిన నాయి బ్రాహ్మణులు

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :



మెట్‌పల్లి నాయి బ్రాహ్మణ సేవ సంఘం అధ్యక్షులు ముత్యాల రమేష్ ఆధ్వర్యంలో ఎంపీ నిధులకై రాష్ట్ర బిజెపి నాయకులు డాక్టర్ చిట్నేని రఘును సంఘం అభివృద్ధి కొరకై ఎంపీ నిధుల నుండి 10 లక్షల రూపాయలు మంజూరు చేయించలని ఇట్టి వినతిపత్రం ద్వారా వారు తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్ ,నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు ముత్యాల రమేష్ , ఉపాధ్యక్షులు నడికుడ పెద్ద సాయన్న , ప్రధాన కార్యదర్శి వెల్లుల్ల సతీష్ , కోషాధికారి చిట్యాల సత్యనారాయణ, కొదురుపాక ముత్తయ్య , సమ్మెట గంగాధర్, కథలపురం గోపి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులు తరలిరావాలి

ఓదెల ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద ఆగస్టు 2 శనివారం సాయంత్రం 3 గంటలకు తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి కి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చి తెలంగాణ ఉద్యమకారులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరడం జరుగుతుందని విలేకర్ల సమావేశంలో మాట్లాడిన తెలంగాణ ఉద్యమకారుల పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా కేంద్రానికి ఆగస్టు 2న ఉద్యమకారులు తరలివచ్చి విజయవంతం చేసి తమ ఐక్యతను తెలియజేయాలని కోరారుఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర కార్యదర్శి కందుల సదాశివ్ కర్క మోహన్ రెడ్డి కందుల అశోక్ పటేల్ అమ్ముల మల్లయ్య మేరా శంకరయ్య పెండం చేరాలు జంగం కొమరయ్య మాటూరి రాజు బండారి చంద్రయ్య మాటూరి అంజయ్య తొట్ల కొమురయ్య కర్రె లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు




## గుట్టల మట్టి తరలింపుపై అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు

మెట్ పల్లి,ప్రభాతవార్త:



మండలంలోని కొండ్రికర్ల గ్రామ చెరువు ప్రక్కన ఉన్న గుట్ట మొరం మట్టి కోనరావుపేట గ్రామస్తులు అక్రమంగా తరలిస్తున్నారని కొండ్రికర్ల గ్రామస్తులు గురువారం అదనపు కలెక్టర్ బిఎస్ లత కు వెల్లుల్ల లో ఫిర్యాదు చేసారు.ప్రభుత్వ గుట్టల మట్టి త్రవ్వడమే కాకుండా,మట్టి తరలించాక,గుట్ట భూమిని చదును చేసి కొనరావుపేట గ్రామస్తులు వారి వ్యవసాయ భూమిలో కలుపుకొని వ్యవసాయం కోసం వాడుకుంటున్నారని తెలిపారు.ఈ విషయమై గతంలో కూడా గ్రామస్తులందరం కలిసి అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికి,ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు.ఇకనైనా మాయందు దయతలచి చెరువు గుట్టకు సర్వే చేయించి,హద్దులు గుర్తించి,ప్రభుత్వ గుట్టకు సంబంధించిన భూమిని కాపాడాలని కొండ్రికర్ల గ్రామస్తులు ఫిర్యాదులో పేర్కొన్నారు.

## ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

**ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

మల్లాపూర్,ప్రభాతవార్త:



మల్లాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికల నూతన రేషన్ కార్డుల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అదనపు కలెక్టర్ బిఎస్ లత తో కలిసి గురువారం పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రేషన్ కార్డు నిరంతర ప్రక్రియని ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని మండలంలో నూతనంగా ఒక వెయ్యి 1088 నూతన రేషన్ కార్డులు మంజూరయ్యాయని అన్నారు.అలాగే ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వనత దపుల నర్సయ్య,ఆర్డీఓ శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి చేయూత

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :

ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ వారి చేయూత మెట్ పల్లి పట్టణంలోని బోయవాడ నివసిస్తున్న అంబటి రాము గురువారం అనారోగ్యంతో మృతి చెందగా వీరిది చాలా నిరుపేద కుటుంబం బర్ల కాపరి కాస్తూ జీవనం సాగిస్తున్నారు అని తెలుసుకున్న ట్రస్ట్ సభ్యులు దహన సంస్కారానికి కావలసిన కట్టెలు ట్రస్ట్ నిధులొచ్చే ఏర్పాట్లు చేయడం జరిగింది. ఇలాంటి నిరుపద కుటుంబానికి ఆర్థికంగా సహాయం చేయడానికి ముందుంటామని ట్రస్ట్ అధ్యక్షులు సురిగి శ్రీనివాస్ తెలిపారు.

## గుడుంబా తయారు చేస్తే కఠిన చర్యలు

వీర్నపల్లి ప్రభాత వార్త:

తెల్లవారుజామున వీర్నపల్లి ఎస్సై వేముల లక్ష్మణ్ కు తెలిసిన విశ్వానియా నమ్మకమైన సమాచారం మేరకు తన సిబ్బందితో కలిసి అడివిపదిర గ్రామంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టగా భూక్య సుజాత, భూక్య శివలాల్ ఇండ్లలో గుడుంబా పట్టుకొని వారిపై కేసు నమోదు చేయడం జరిగింది. దాదాపుగా 150 లీటర్ల ముడిసరుకు ఇతర ముడి పదార్థాలు ధ్వంసం చేయడం జరిగింది మండలంలో గుడుంబా తయారు చేసే వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై వేముల లక్ష్మణ్ అన్నారు

# సిరిసిల్ల వార్త

## మాదక ద్రవ్యాల పై విద్యార్థులకు అవగాహన

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

మండలములోని దాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు గురువారం మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించారు. మిషన్ పరివర్తన మరియు నషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా మాదక ద్రవ్యాల వినియోగం నియంత్రణ పై వివరించారు. సిరిసిల్ల జిల్లా కమ్యూనిటీ ఎడ్యుకేటర్ మంద జనార్ధన్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు, మత్తుపదార్థాల వాడకం వలన శారీరక, మానసిక ఆరోగ్యాన్ని బలహీనపరచడంతో పాటు కుటుంబం, సమాజం, దేశ అభివృద్ధికి కూడా పెద్ద అడ్డంకిగా మారతాయన్నారు. విద్యార్థిని విద్యార్థులు ఈ చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని తమ లక్ష్యాలను తెలుసుకొని, సానుకూల దృక్పథంతో



ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాణి, ఉపాధ్యాయులు తూముకుంట నరేందర్ రెడ్డి, దావీద్, సంజీవ్ పాల్గొన్నారు

## విద్య ద్వారా ఉన్నత లక్ష్యాలు సాధ్యం

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

.విద్య ద్వారా మాత్రమే ఉన్నత లక్ష్యాలు సాధ్యం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. తంగళ్ళపల్లి మండలంలోని మండేపల్లి గ్రామంలోని తెలంగాణ మోడల్ స్కూల్ లో ఆన్ అకాడమీ ద్వారా ఆన్ లైన్ తరగతులను కేకే మహేందర్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ విద్య ద్వారా మాత్రమే ఉన్నత లక్ష్యాలు సాధిస్తామని అన్నారు. పేదలు అధికంగా ఉండే ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే పిల్లలకు జాతీయ స్థాయి పోటీ పరీక్షల రాసేందుకు ఆన్ లైన్ తరగతుల ద్వారా మంచి శిక్షణ ఉచితంగా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఆన్ లైన్ తరగతుల్లో దేశంలోని నిపుణులైన టీచర్లచే పిల్లలకు బోధన జరుగుతుందని, ఢీల్లీ లో విద్యార్థులకు అందే శిక్షణ నేడు సాంకేతికతను వినియోగించుకుని మన సిరిసిల్ల జిల్లాలోని విద్యార్థులకు కూడా అందిస్తున్నామని అన్నారు. ప్రతి రోజు కనీసం 2 గంటల పాటు ఆన్ లైన్ కోచ్చింగ్ తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థి జీవితంలో 10,11,12వ తరగతులు 3 సంవత్సరాలు చాలా కీలక సమయమని, దీనిని సద్వినియోగం చేసుకుంటే జీవితం



బాగుంటుందని అన్నారు. ముఖ్యమైన పాఠ్యాంశాలలో బేసిక్స్ ఇంటర్ లో ప్రారంభం అవుతాయని అన్నారు. కాలిక్యులస్, ఆర్గానిక్ ఫార్మింగ్, ఎలక్ట్రో మ్యాగ్నెటిసమ్ వంటి ముఖ్యమైన పాఠ్యాంశాలను కాన్సెప్ట్ పక్కాగా నేర్చుకోవాలని అన్నారు. ఆన్ లైన్ తరగతులలో మన సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం ఉందని, ప్రతి విద్యార్థి తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు ఏదైనా ఇబ్బందులు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకుని వస్తే సత్వరమే పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ప్రభుత్వం కల్పించిన ఆన్ లైన్ తరగతులు శిక్షణ సౌకర్యం విద్యార్థుల సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

ముస్తాబాద్, ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, ముస్తాబాద్ మండల నామాపూర్ గ్రామం లోని తెలంగాణ మోడల్ స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులు, టాయిలెట్స్, స్టోర్ రూమ్ లను స్వయంగా తిరిగి పరిశీలించారు. విద్యార్థులచే హిందీ ఇంగ్లీష్ పాఠాలను చదివించి పలు ప్రశ్నలు అడిగి సమాదానాలు రాబాట్టారు. స్కూల్ లోని విద్యార్థులతో కాసేపు ముచ్చటించి వారు ఏమి తిన్నారు ఎలా ఉంది ఫుడ్ అని అడిగి తెలుసుకుని, టేబుల్ టెన్నిస్ గేమ్స్ ఆడాలని పేర్కొన్నారు. హాజరు వివరాలు స్వయంగా పరిశీలించి అటెండెన్స్ వివరాలు తెలుసుకున్నారు.

## విద్యార్థులకు సామాగ్రి, నగదు అందజేత

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

మండలములోని వల్లంపట్ల జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు బిగ్ హెల్ప్ ఫర్ ఏడ్యూకేషన్ సంస్థ గురు వారం విద్యా సామాగ్రీ, అందించారు. అంతే కాకుండా పదవతరగతిలో అధిక మార్కులు సాధించిన నేహా కు వేయి, ద్వితీయ స్థానములో నిలిచిన కుమార్ కు ఐదు వందలు నగదు అందించారు. ఈ కార్యక్రమం లో విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ కేతిరెడ్డి అనసూర్య నర్సింహా రెడ్డి, ప్రధానోపాధ్యాయులు గోవర్ధన్, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## గత ప్రభుత్వంలో సంతలో పశువుల్లాగా ఇతర పార్టీ ఎమ్మెల్యేలను ఫిరాయించింది మీరు కాదా

ముస్తాబాద్, ప్రభాతవార్త

ముస్తాబాద్ మండల కేంద్రంలో వరలక్ష్మి హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గారు మరియు సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కె.కె మహేందర్ రెడ్డి ఈ సందర్భంగా వారు పలు అంశాలు ప్రస్తావిస్తూ మాట్లాడారు. గతంలో మీరు అధికారంలో ఉన్నప్పుడు సంతలో పశువులను కొన్నట్లు ఇతర పార్టీలో గెలిచిన ఎమ్మెల్యేలను తీసుకొని సీఎల్పీ నే విలీనం చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు ఆనాడు మీరు ఏం మాట్లాడారు? మీ విధానాలు నచ్చక కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల యొక్క అభివృద్ధి సంక్షేమం గురించి ఆలోచించే తత్వం చూసి రైసింగ్ నెంబర్ వన్ తెలంగాణ అనే గొప్ప సంకల్పాన్ని తీసుకొని ముందుకు వెళుతున్న ప్రజా ప్రభుత్వము ఆలోచనలు నచ్చి ఎమ్మెల్యేలు పార్టీలో చేరితే తప్పా? మేము ఆనాడే చెప్పాము ఈ అంశం స్పీకర్ పరిధిలో ఉంటుంది అని కానీ అవి ఏమీ వినకుండా నానా యాగి చేసి కొండను తవ్వి ఎలుకను పట్టినట్టుంది ప్రతిపక్ష పార్టీ నేతల తీరు అన్నారు. సుప్రీంకోర్టు నిర్ణయంపై మా స్పీకర్ గారు వారికి విధించిన గడువు లోగా నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నాము, దీనిపై రాద్ధాంతం చేయకుండా మీ ప్రతిపక్ష పాత్రను సరిగా పోషించండి అన్నారు. ఆనాడు అధికారంలో ఉన్న నాడు ఆ నలుగురే మొత్తం నడిపించారు అధికారం పోయాక ఇప్పుడు ఇద్దరే నడిపిస్తున్నారుఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ మాజీ ఎంపిటిసిలు యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు సోషల్ మీడియా కన్వీనర్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు మహిళలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, కేకే మహేందర్ రెడ్డి లతో కలిసి గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో శ్రీ షిర్డీ సాయిబాబా గ్రామ సమాఖ్య మహిళా సంఘం ద్వారా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత విప్ మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళా సంఘాల ద్వారా నడిపే 3వ పెట్రోల్ బంక్ ప్రారంభించిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. పేదల సంక్షేమం ఎజెండాగా ఇందిరమ్మ పాలన రాష్ట్రంలో కొనసాగుతుందని అన్నారు. ఇండియా అంటే ఇందిరా, ఇందిరా అంటే ఇండియా ప్రపంచం కొనియాడేలా ఇందిరమ్మ పాలన చేసిందని అన్నారు. పెట్రోల్ బంక్ ద్వారా లక్షల రూపాయల ఆదాయం వస్తుందని, ఆ నిధులను రివాల్వింగ్ ఫండ్ లో పెట్టి బాగా వినియోగించుకోవాలని కోరారు. మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ను త్వరగా పూర్తి చేయడంలో కృషి చేసిన అధికారులు, సిబ్బంది కు కలెక్టర్ ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, జిల్లా సంక్షేమ ఆదికారి లక్ష్మీ రాజం, తహసిల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీవో రాజేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమీద్, బీసీ సంఘం నాయకులు పర్ష హనుమాన్లు, జిల్లా నాయకులు కొమిరిశెట్టి తిరుపతి, గడ్డం నర్సయ్య, బ్లాక్ కమిటీ అధ్యక్షులు దొమ్మాట నరసయ్య, ఏపిఎం సుదర్శన్ లతోపాటు పలువురు నాయకులు అధికారులు మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## విద్య ద్వారా ఉన్నత లక్ష్యాలు సాధ్యం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

విద్య ద్వారానే ఉన్నత లక్ష్యాలు సాధ్యమని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. గంభీరావుపేట మండల పరిధిలోని దమ్మన్నపేట ఆదర్శ పాఠశాలలో గురువారం ఆన్ అకాడమీ ద్వారా ఆన్ లైన్ తరగతులను నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి తో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్య ద్వారా మాత్రమే ఉన్నత లక్ష్యాలు సాధిస్తామని అన్నారు. పేదలు అధికంగా ఉండే ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే పిల్లలకు జాతీయ స్థాయి పోటీ పరీక్షల రాసేందుకు ఆన్ లైన్ తరగతుల ద్వారా మంచి శిక్షణ ఉచితంగా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆన్ లైన్ తరగతుల్లో దేశంలోని నిపుణులైన టీచర్లచే పిల్లలకు బోధన జరుగుతుందని, ఢీల్లీ లో విద్యార్థులకు అందే శిక్షణ నేడు అదే సాంకేతికతను వినియోగించుకుని మన సిరిసిల్ల జిల్లాలోని విద్యార్థులకు అందిస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి రోజు కనీసం 2 గంటల పాటు ఆన్ లైన్ కోచ్చింగ్ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థి జీవితంలో 10,11,12వ తరగతులు 3 సంవత్సరాలు చాలా కీలక సమయమని, దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటే జీవితం బాగుంటుందని అన్నారు. ముఖ్యమైన పాఠ్యాంశాలలో బేసిక్స్ ఇంటర్ లో ప్రారంభం అవుతాయని అన్నారు. కాలిక్యులస్, ఆర్గానిక్ ఫార్మింగ్, ఎలక్ట్రో మ్యాగ్నెటిసమ్ వంటి ముఖ్యమైన పాఠ్యాంశాలను కాన్సెప్ట్ పక్కాగా నేర్చుకోవాలని అన్నారు. ఆన్ లైన్ తరగతులలో మన సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం ఉందని, ప్రతి విద్యార్థి తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.



# ప్రభుత్వ పథకాలను సద్వినియోగంచేసుకోవాలి

## జిల్లా అదనపు కలెక్టర్ బి ఎస్ లత

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :

ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలన్నింటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత అన్నారు. మండల కేంద్రంలోని రైతువేదిక ఆవరణలో గురువారం కొత్త రేషన్ కార్డుల పంపిణీకి కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేసే సన్న బియ్యం మంచి పోషకాహారమని వాటిని బయట మార్కెట్లో అమ్ముకోకుండా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం ఇచ్చిన కొలతల ప్రకారం నిర్మించుకోవాలని, ఇందిరమ్మ ఇండ్లకు వాడే ఇసుక సిమెంటు తదితర సామాగ్రిని ఎవరైనా ఎక్కువ ధరలకు అమ్మినట్లయితే వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ కొత్తగా రేషన్ కార్డు పొందిన మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని,



విద్యతోనే అన్ని సాధ్యమవుతాయని, ప్రభుత్వ గురుకులాలు, పాఠశాలలో ప్రస్తుతం మంచి పోషకాహారం అందిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం మండలంలో నూతనంగా 806 రేషన్ కార్డులు మంజూరయ్యాయని, 2361 రేషన్ కార్డులలో మార్పులు చేర్పులు జరిగాయని తహసీల్దార్ వరప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి ఆర్డీవో శ్రీనివాస్, సివిల్ సప్లై డిఎం జితేందర్, డిప్యూటీ తాసిల్దార్ ప్రసాద్, ఆర్ఐలు రమేష్, రేవంత్, ఇబ్రహీంపట్నం ఏఎంసీ చైర్మన్ బోరిగం రాజు, వైస్ చైర్మన్ వెంకటరెడ్డి ఆయా గ్రామాల నాయకులు, రేషన్ డీలర్లు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్నను దర్శించుకున్న జిల్లా ఎస్పీ

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే గురువారం దర్శించుకున్నారు. రాజన్న సన్నిధికి వచ్చిన ఎస్పీకి ఆలయ అర్చకులు, వేద పండితులు వేదమంత్రాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామివారిని ఎస్పీ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం ఆలయ కళ్యాణ మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనాలు అందించారు. ఆలయ పర్యవేక్షకులు జి.శ్రీనివాస్ శర్మ స్వామివారి లడ్డూ ప్రసాదాన్ని ఎస్పీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ టౌన్ ఇన్‌స్పెక్టర్ వీరప్రసాద్, ఆలయ సిబ్బంది తదితరులున్నారు.

# అభివృద్ధి,సంక్షేమమే కాంగ్రేస్ ప్రభుత్వ లక్ష్యం

## -మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

మెట్ పల్లి,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి,ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోంది అని రాష్ట్ర ఎస్సి,ఎస్టీ,మైనారిటీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.పట్టణంలోని జువ్వాడి భవన్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..గత బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఒక్క జగిత్యాల జిల్లా వ్యాప్తంగా 55 వేల కొత్త రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని పేర్కొన్నారు.బిఆర్ఎస్ హయాంలో కనీసం రేషన్ కార్డుల దరఖాస్తు స్వీకరణ కూడా చేపట్టలేదని,ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల వ్యవధిలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవతో జగిత్యాల జిల్లా వ్యాప్తంగా 55 వేల మందికి నూతన రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందన్నారు.ఇందులో ముఖ్యంగా కోరుట్ల నియోజకవర్గానికి 11 వేల నూతన రేషన్ కార్డులు మంజూరు చేశామని,మరో 14 వేల మంది పేర్లను రేషన్ కార్డులలో నూతనంగా యాడ్ చేయడం జరిగిందన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని పనిని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద ప్రజలు కూడా సన్న బియ్యంతో కడుపునిండా తినాలనే సంకల్పంతో,నూతన రేషన్ కార్డులు మంజూరు చేయడమే కాకుండా రేషన్ కార్డుదారులందరికీ రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం,ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు,తదితర పథకాలు అమలు చేయడం జరిగిందని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఏ విధంగా జరిగితే,ఆ విధంగా దశల వారిగా ఇంటి యజమాని ఖాతాలో డబ్బులు జమవుతాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ఒక్కో నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని,నిరుద్యోగ యువకులకు ఇప్పటివరకు 60 వేల మందికి ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నారు.గత ప్రభుత్వంలో రైతు రుణమాఫీ చేయలేదు కానీ,కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల రూపాయల వరకు రైతు రుణమాఫీ చేయడం జరిగిందని,అలాగే 9 రోజుల వ్యవధిలో 9కోట్ల రూపాయల రైతు భరోసా అందజేసిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో గత ఎన్నికల్లో కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా కులగనన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపి గవర్నర్ ద్వారా రాష్ట్రపతికి పంపించడం జరిగిందన్నారు. ప్రతిపక్షాలు దీనిని రాద్దాంతం చేయడం తగదని,బీసీ కులగనన, ఎస్సి ఎబిసి వర్గీకరణ కు ప్రతిపక్షాలు ఎందుకు సహకరించడం లేదని ప్రశ్నించారు. సామాన్య కార్యకర్త అయిన నేను నేడు మంత్రిగా అయ్యానంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని,బిసి సామాజిక వర్గానికి చెందిన ఒక వ్యక్తిని పిసిసి అధ్యక్షున్ని చేసిందంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీ గొప్పతనం అన్నారు. ఇలాంటి అవకాశాలు కేవలం కాంగ్రెస్ పార్టీలోనే వస్తాయని, ఇతర ఏ పార్టీలోనూ ఇలాంటి గుర్తింపు లభించదన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా మంత్రి శ్రీధర్ బాబు,జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లతో కలిసి పనిచేసి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో, పట్టణాల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరేలా కృషి చేస్తామన్నారు.స్వర్గీయ మాజీ మంత్రి రత్నాకర్ రావు చేసిన అభివృద్ధి తప్ప కోరుట్ల నియోజకవర్గంలో గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో చేసింది శూన్యం అని,ప్రస్తుతం వారి తనయులు జువ్వాడి నర్సింగరావు,జువ్వాడి కృష్ణారావు లు అధికారం లేకపోయినా ప్రజాభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తున్నారన్నారు. తండ్రికి తగ్గ తనయులుగా నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్నారని కొనియాడారు. ఈసమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్, పట్టణ,మండల అధ్యక్షులు జెట్టి లింగం,తిపిరెడ్డి అంజిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగికి పదవీ విరమణ అనివార్యం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



ఉద్యోగికి పదవీ విరమణ అనివార్యమని సింగరేణి ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య అన్నారు. సింగరేణి ఆర్జీ 2 ఏరియా జిఎం కార్యాలయంలోని సెక్యూరిటీ విభాగంలో జమేదార్‌గా విధులు నిర్వహించిన జె.సంపత్ విజయ్ కుమార్ ఉద్యోగ విరమణ పొందుతున్న సందర్భంగా జిఎం కార్యాలయం వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిఎం బి.వెంకటయ్య హాజరై ఉద్యోగ విరమణ పొందిన జె.సంపత్ విజయ్ కుమార్‌ని శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందజేశారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి యొక్క శేషజీవితం అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి పి.అరవింద్ రావ్, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం ఐఈ మురళీకృష్ణ, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, సీనియర్ ఎస్టేట్స్ సునీత, పర్చేస్ ఎస్ఈ పండరీనాథ్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, డివైపిఎంలు వేణుగోపాల్, వంశీధర్, సీనియర్ పర్సనల్ అధికారి సధన్, ప్రోగ్రామర్ అశ్వనీ తదితరులున్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు పంపిణీ

## సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**గొల్లపల్లి, ప్రభాతవార్త :** అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గురువారం గొల్లపల్లి మండల కేంద్రంలోని శ్యాంసుందర్ రెడ్డి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన రేషన్ కార్డులు, కళ్యాణ్ లక్ష్మి, షాది ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు హాజరయ్యారు. గొల్లపల్లి మండలానికి మంజూరైన 1658 నూతన రేషన్ కార్డులు, 67 లక్షల రూపాయల విలువ గల 67 కళ్యాణ లక్ష్మి చెక్కులు, 18 లక్షల విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రేషన్ కార్డులు అందనివారు ఆందోళన చెందవద్దని కార్డులు జారీ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో 10 సంవత్సరాల కాలంలో రేషన్ కార్డులు మంజూరు చేసిన దాఖలాలు లేవని ప్రజా పాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేసి తీరుతామన్నారు. దేశంలో పేద వర్గాలకు సన్న బియ్యం అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు పేద వర్గాలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడానికి ఐదు లక్షల రూపాయలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తామని తెలిపారు.మల్లన్నపేటకు ఆర్టీసీ బస్ ప్రారంభంమండలంలోని మల్లన్న పేట శంకరరావుపేట, వెంగలాపూర్, నంది పల్లె గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో గ్రామాల నాయకులు ప్రజలు సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ దృష్టి తెలుసుకోవడంతో ఆర్టీసీ డిపో మేనేజర్ కల్పనతో మాట్లాడి గురువారం రోజున మల్లన్న పేటలో బస్సును పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ముందుగా మల్లికార్జున స్వామి ఆలయంలో స్వామివారి దర్శనం చేసుకున్నారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ప్రతిరోజు రెండు ట్రిప్పులు నడిచే విధంగా చూడాలని డిపో మేనేజర్ ను ఆదేశించారు. అనంతరం మల్లికార్జున స్వామి ఆలయం వద్ద ఏర్పాటుచేసిన వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. మొక్కలను కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, ఆర్డిఓ మధుసూదన్, డిపో మేనేజర్ కల్పన, తహసీల్దార్ వరందన్, ఎంపీడీవో రాంరెడ్డి, ఎంపీ ఓ సురేష్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్,వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి, మాజీ ఎంపీపీ భీమ సుజాత,ఆర్ ఐ లు అనూష,జీవన్,ఏపీఓ మర్రి వేణు,పంచాయతీ కార్యదర్శి రమేష్,మాజీ సర్పంచ్ లు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు



# పారాక్వాట్ విక్రయంలో నిబంధనలు పాటించాల్సిందే

◈ దుష్పరిణామాలపై రైతులకు అవగాహన కల్పించాలి
◈ వినియోగం తగ్గించేలా చర్యలు తీసుకోవాలి
◈ కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

పంటల్లో కలుపు నివారణకు ఉపయోగించే పారాక్వాట్ (గడ్డి మందు)ను విక్రయించే పెస్టిసైడ్ డీలర్లు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో కలెక్టర్ ఆధ్వర్యంలో పెస్టిసైడ్ డీలర్లు, టీఎస్ ఎంసీఈసీ సభ్యులు, డీపీపీ సభ్యుడు డాక్టర్ బండారి రాజ్ కుమార్, డీపీపీ సభ్యుడు నెఫ్రాలజిస్ట్ డాక్టర్ రాకేష్, వ్యవసాయ శాఖ అధికారులతో పారాక్వాట్ మందు దుష్పరిణామాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పారాక్వాట్ పిచికారీ సమయంలోనూ జాగ్రత్తలు తీసుకోకుంటే గాలి ద్వారా రైతుల ఊపిరితిత్తులు, కాలేయం, కిడ్నీలు దెబ్బతిని ప్రాణాలకే ముప్పు వాటిల్లుతుందన్నారు. ఈ మందు మీద పడిన ప్రమాదమన్నారు. విక్రయించిన డీలర్ వద్ద తప్పనిసరిగా రైతుల వివరాలు ఉండాలని సూచించారు. రైతుల సంతకం, ఆధార్, పట్టాదారు పాసుపుస్తకం, ఫోన్ నెంబర్ వివరాలు తీసుకోవాలన్నారు. ఈ మందు అమ్మేటప్పుడు రసీదుపై డీలర్ సంతకం, పంటలకే ఉపయోగిస్తానని రైతు సంతకం తీసుకోవాలన్నారు. అందరూ డీలర్లు తమ పరిధి ఏఈఓ, ఏవోల ఫోన్ నెంబర్లు తమ వద్ద ఉంచుకోవాలన్నారు. ఏఈఓ అనుమతి లేకుండా ప్రమాదకరమైన ఈ మందును రైతుకు అమ్మవద్దని సూచించారు. వివరాలు సిద్ధం చేయాలి: జిల్లా వ్యాప్తంగా గత సంవత్సర కాలంలో ఈ మందును మండలాల వారీగా ఎంతమంది రైతులు వినియోగించారో వివరాలు సిద్ధం చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.



**అవగాహన కల్పించాలి**

ఈ మందుతో కలిగే దుష్పరిణామాలపై రైతు వేదిక, రైతు నేస్తం కార్యక్రమాల్లో అన్నదాతలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. శానిటేషన్ పనులకు ఉపయోగించే ఈ మందును విక్రయించేటప్పుడు పట్టణాల్లో కమిషనర్, పంచాయితీల్లో కార్యదర్శి సంతకం తప్పనిసరిగా ఉండాలని డీలర్లను ఆదేశించారు. పారాక్వాట్ ను చాలా చోట్ల నిషేధించారని.. ఈ మందు పై విదేశాల్లో ఆంక్షలు కూడా విధించారని పేర్కొన్నారు. డాక్టర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణలో పంటలో కలుపు నివారణకు ఎక్కువగా ఈ గడ్డి మందును వినియోగిస్తున్నారని తెలిపారు. ఈ మందు పిచికారీ సమయంలో జాగ్రత్తలు తీసుకోకుంటే రైతుల ప్రాణాలకే ముప్పని అన్నారు. ఈ గడ్డి మందుకు విరుగుడు లేదన్నారు. ఈ మందును ఇంట్లో స్టోర్ చేస్తే ప్రమాదకరమని, చిన్నపిల్లలకు దూరం ఉంచాలన్నారు. సామాజిక బాధ్యతగా దీనిని అరికట్టేందుకు కృషి చేయాలని కోరారు. ఇటీవల కేంద్ర మంత్రి బండి సంజయ్ ని కలిసి విన్నవించినట్లు పేర్కొన్నారు. సాధ్యమైనంత వరకు దీనిని వినియోగించవద్దని కోరారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, ఏడీఏ లు శ్రీధర్, మహేష్, రాజేందర్, ప్రియదర్శిని, పెస్టిసైడ్ డీలర్ల అసోసియేషన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్, సూపర్వైజర్ సస్పెన్షన్

**-గంగాధర సిడిపిఓకు షోకాజ్ నోటీస్ జారీ**

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన అంగన్వాడీ టీచర్, సూపర్వైజర్ ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. గంగాధర సిడిపిఓ నర్సింగారాణికి షోకాజ్ నోటీస్ ఇచ్చారు. ఈనెల 30వ తేదీ బుధవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చొప్పదండి మండలం రుక్మాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా నిరుపయోగంగా ఉన్న అంగన్వాడీ కేంద్రం గదిలో ఆట వస్తువులు ఉంచి తాళం వేయడం, పిల్లలు ఉపయోగించే వాష్ రూములకు అంగన్వాడీ పనివేళల్లో తాళం వేసి ఉంచడం, పిల్లల హాజరు తక్కువగా నమోదవడం, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం వంటి కారణాలవల్ల రుక్మాపూర్ అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడీ టీచర్ గా విధులు నిర్వహిస్తున్న వి. స్వరూపను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు వెలువరించారు. సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహించాల్సిన సూపర్వైజర్ కే. శశికుమారిని విధుల పట్ల నిర్లక్ష్యం వహించడం, పర్యవేక్షణ లోపం కారణంగా సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు వెలువరించారు. అదేవిధంగా ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల పర్యవేక్షణ లోపం కారణంగా గంగాధర ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ నర్సింగారాణికి షోకాజ్ నోటీసు జారీచేశారు. అంగన్వాడి సెంటర్ల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే, పర్యవేక్షణ లోపిస్తే సంబంధిత అంగన్వాడీ టీచర్లు, పర్యవేక్షకులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

## సివిల్ జడ్జి ఆధ్వర్యంలో బాల సదన్, శిశు గృహ సందర్శన

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలకు అనుగుణంగా, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ, సీనియర్ సివిల్ జడ్జ్ కే వెంకటేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని బాల సదన్ శిశుగృహాలను గురువారం సందర్శించారు. చిన్నారులతో ముచ్చటిస్తూ కష్టపడి చదువుకుని ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత సాధించాలని తెలియజేశారు, బాలసదన్, శిశు గృహాలలోని వంట, ఆహార పదార్థాలను నిలువచేసే గదులను తనిఖీ చేశారు. పిల్లలు క్రమశిక్షణను అలవర్చుకోవాలని, పిల్లల యొక్క ఆరోగ్య సమస్యలపై శ్రద్ధ వహించాలని కోరారు అధికారుల గైరహాజర్ పై అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పిల్లలకి పండ్లను పంపిణీ చేశారు. ఎలాంటి న్యాయపరమైన లేదా న్యాయ సేవ అవసరమైన సంప్రదించాల్సిందిగా తెలిపారు.

## శుభకార్యంలో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే

పెద్దపల్లి, ప్రభాతవార్త.

హైదరాబాద్ మేరియట్ హోటల్లో కరీంనగర్ ఎమ్మెల్సీ ఎల్. రమణ కుమారుడి నిశ్చితార్థం వేడుక గురువారం జరిగింది. ఈ వేడుకల్లో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాబోతున్న నూతన వధూవరులను ఆశీర్వదించారు.



## సీయూటీఈ 2025 అర్హత పరీక్షల్లో సత్తాచాటిన మైనార్టీ గురుకులం విద్యార్థులు

తిమ్మాపూర్, ప్రభాత వార్త:





మండల కేంద్రం లోని మానకొండూర్ మైనారిటీ గురుకుల కళాశాలకు చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థులు సీయూటీఈ 2025 ప్రవేశ ఫలితాల్లో సత్తా చాటి దేశంలోని ప్రముఖ యూనివర్సిటీలలో సీట్లు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ పిడిశెట్టి సంపత్ తెలిపారు. పాండిచ్చేరి సెంట్రల్ యూనివర్సిటీలో మానకొండూర్ మైనారిటీ గురుకుల కళాశాలకి చెందిన రవితేజ, ఎం.డి అఫ్రోజ్, జి. అజయ్, ఏ. అజయ్, రాంచరణ్ లు సీట్లు సాధించారని అలాగే సిటీ కాలేజీలో ఎం. రాకేష్, ఎండీ. సాజిద్ లు నిజాం కాలేజీలో ఎండీ. సమీర్ పాషా, బి. రిజ్వాన్, ఎం. గౌతంసాయి లను ప్రిన్సిపాల్ పిడిశెట్టి సంపత్, అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

## పారమితలో ఘనంగా ఏక్ పేడ్ మాకే నామ్

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు, సీబీఎస్ఈ పాఠశాలల్లో "ఏక్ పేడ్ మా కే నామ్" అనే కార్యక్రమం గురువారం ప్రారంభించారు. కరీంనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో విద్యార్థులు వారి తల్లుల పేరు మీద మొక్కలు నాటి ప్రకృతి పట్ల తమకున్న ప్రేమను చాటుకున్నారు. పచ్చదనాన్ని పెంపొందించే ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఉపాధ్యాయులు కూడా పాల్గొని మొక్కలు నాటి వారి అభిమానాన్ని చాటారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా॥ ఇ. ప్రసాద రావు మొక్కలు నాటిన విద్యార్థులను అభినందిస్తూ వారు నాటిన ప్రతి మొక్క కూడా ఒక సజీవ జ్ఞాపకంగా నిలిచి, భవిష్యత్ తరాలకు స్ఫూర్తినింపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోద్ రావు, రమణ, వి.యు. యం. ప్రసాద్, హన్మంత రావు, పాఠశాలల ప్రధానోపాధ్యాయుడు గోపికృష్ణ, సమన్వయ కర్తలు నాగరాజు, రాము, రవీంద్ర పాత్రో, భవానీ, నిఖిత, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## పదవి విరమణ అధికారులకు ఘనంగా వీడ్కోలు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:




కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో వివిధ హోదాల్లో సుదీర్ఘకాలం పాటు విశేష సేవలందించి గురువారం పదవీ విరమణ పొందిన ఏడుగురు పోలీసు అధికారులను సిపి గౌస్ ఆలం ఘనంగా సన్మానించారు. పదవీ విరమణ పొందిన వారిలో కరీంనగర్ సీసీఎస్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా పనిచేసిన డి. రాజేందర్, జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సైగా పనిచేసిన ఎం. వెంకటేశ్వర్లు, ఎల్.ఎం.డి. పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సైగా పనిచేసిన కె. దామోదర్ రావు , రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఎఎస్సై లుగా పనిచేసిన ఈ. గోపాల్ రెడ్డి, వై. చంద్రమోళి , ఇల్లందకుంట పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సైగా పనిచేసిన ఎం. మల్లయ్య, ఏఆర్ ఎస్సైగా పనిచేసిన ఎం. మహేందర్ రెడ్డిలు ఉన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ, ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ ఒక సాధారణ ప్రక్రియ అని, అయితే అనేక సవాళ్లతో కూడుకున్న పోలీస్ ఉద్యోగాన్ని విజయవంతంగా పూర్తి చేసి పదవీ విరమణ పొందడం ఒక గొప్ప విజయమని కొనియాడారు. పోలీసు అధికారులు అందించిన సేవలకు వారి కుటుంబ సభ్యుల సహకారం ఎంతో కీలకమని ఆయన గుర్తు చేశారు. పదవీ విరమణ పొందుతున్న అధికారులు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. అనంతరం, పోలీస్ కమీషనర్ స్వయంగా పదవీ విరమణ పొందుతున్న అధికారులను పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించారు. వారికి జ్ఞాపికలను అందజేసి, వారి భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, రిజర్వు ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి (సంక్షేమం), కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్సై మామిడాల సురేందర్ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు ఎరువుల సమస్య రాకుండా చూడాలి

**-కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

రైతులకు ఎరువుల సమస్య రాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో గురువారం డీఏవో భాగ్యలక్ష్మి, ఏడీఏలతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేస్తూ.. ఎరువుల దుకాణాల్లో ధరల పట్టికను సూచించేలా బోర్డును ఏర్పాటు చేయించాలన్నారు. ఎరువులు నిల్వ చేసే గోదాములు శుభ్రంగా ఉంచాలన్నారు. ప్రతి కొనుగోలును తప్పనిసరిగా రిజిస్టర్ లో నమోదు చేయాలని పేర్కొన్నారు. స్టాక్ నిల్వ వివరాలు పక్కాగా నమోదు చేయాలన్నారు. దుకాణాల్లో తప్పనిసరిగా టోల్ ఫ్రీ నెంబర్ రైతులకు కనిపించేలా ఏర్పాటు చేయించాలన్నారు. ఆయిల్ పామ్ సాగు పెంచాలి: జిల్లాలో ఆయిల్ పామ్ సాగు పెంచేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఆయిల్ పాం సాగు చేస్తే కలిగే లాభాలు, ప్రభుత్వం అందించే రాయితీని రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

# హౌసింగ్‌బోర్డు కాలనీలో.. వరద కాల్వ నిర్మాణం కోసం

**మాజీ వార్డు సభ్యుని అమరణ నిరాహారదీక్ష..**

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీ, అంబేద్కర్ కాలనీ లోతట్టు ప్రాంతాలు గతంలో ఎన్నడు లేని విధంగా గత 10సంవత్సరాల కాలంలో నాలుగు సార్లు 200లకు పైగ ఇండ్లు నీట మునిగిపోవడంతో కాలనీవాసులకు అంతులేని నష్టం జరిగింది. కాలనీలో కొంత మంది భూబకాసురులు రాజకీయ పరపతి కల్గిన నాయకులు, డబ్బున్న పెద్దలు నాల కాల్వలపై అక్రమ నిర్మాణాలు చేపట్టడం వల్ల నీరు బయటకు వెళ్లిపోలేక కాలనీ ముంపు గురవుతుందని హౌసింగ్ బోర్డు, అంబేద్కర్ కాలనీ వాసులు ఎన్ని సార్లు మొర పెట్టుకున్న పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. దీనితో కాలనీలో 35సంవత్సరాలుగా నివసిముంటున్న మాజీ వార్డు కౌన్సిలర్ తూడి రవిచందర్‌రెడ్డి కాలనీ ప్రజల వానకాల కష్టాలు చూడలేక ముందస్తుగా జిల్లా అధికార యంత్రాంగానికి వినతి పత్రాలు సమర్పించి, గురువారం హౌసింగ్ బోర్డు కాలనీ వాసులు అధిక సంఖ్యలో తరలిరాగా, అందరి సమక్షంలో వరద కాల్వ నిర్మాణానికి రవిచందర్ రెడ్డి అమరణ నిరాహార దీక్ష చేపట్టారు. ఈ వార్త జమ్మికుంట పట్టణంలో దావనంలా వ్యాపించడం జిల్లా అధికార యంత్రాంగానికి ఇంటలిజెన్స్ వర్గాలు అందించడంతో స్థానిక మున్సిపల్ యంత్రాంగం ఒక్కసారిగా అప్రమత్తమైంది.

నిరహారదీక్ష చేపట్టిన అనంతరం తూడి రవిచందర్ రెడ్డి మాట్లాడుతూ హౌసింగ్ బోర్డు కాలనీ మున్సిపాలిటీ పరిధిలో పూర్తి నిరాదరణకు గురైందని, వరద కాల్వలపై అనుమతులు



లేకుండా ఇండ్లు నిర్మించిన అధికారులు చర్యలు తీసుకోవడం లేదన్నారు. వరద కాల్వ కోసం ఎన్ని విజ్ఞప్తులు చేసిన ఈరోజు వరకు ఎవరు పట్టించుకోకపోవడంతో కాలనీ ప్రతిసంవత్సరం నీట మునుగుతుందని, వర్షం కాలం వచ్చిందంటే కాలనీలో సగం ఇండ్లు తాళాలు వేసి ఉంటుందని రవిచందర్ ఆవేదన వ్యక్తం చేసారు. ప్రభుత్వ అధికార యంత్రాంగంలో చలనం రావడానికే కాలనీవాసుల మద్దతుతో అమరణ నిరాహార దీక్ష చేపట్టినట్లు ఆయన స్పష్టం చేసారు. ఈ దీక్షలు ఓట్లకోసమో.. సీట్ల కోసమో కాదని కాలనీలో ముంపుకు గురయ్యే నిరుపేదలు మరోమారు మునగకుండా తనవంతుగా ఈ దీక్ష చేపట్టినట్లు రవిచందర్ స్పష్టం చేసారు. రవిచందర్‌రెడ్డి రాజకీయాలకు అతీతంగా కాలనీవాసుల చిరకాల సమస్యను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మానవీయ కోణంలో పరిగణలోకి తీసుకుని, ప్రతియేట నీట మునిగిపోతున్న కాలనీని జిల్లా మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, వడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌లు ప్రతిష్టాత్మకంగా తీసుకుని, గతంలో ఏ రాజకీయ పార్టీల నాయకులు చేయని ఈ పనిని చేసి తీరాలని హౌసింగ్ బోర్డు కాలనీ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. రవిచందర్‌రెడ్డి అమరణ నిరాహార దీక్ష తీసుకున్న సంఘటన దావనంగా వ్యాపించడంతో హైదరాబాద్‌లో మీటింగ్‌లో ఉన్న మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్ మున్సిపల్ మేనేజర్, ఇతర ఇంజనీరింగ్ అధికారులకు సమాచారం అందించి, దీక్ష శిబిరం వద్దకు వెళ్లి నిమ్మరసం తాగించి విరమింపజేయాలని వారిని ఆదే శించడంతో మున్సిపల్ జి రాజిరెడ్డి, ఎఈలు నరేష్, వికాస్‌లు దీక్ష శిబిరం వద్దకు వచ్చి వరద కాల్వ నిర్మాణానికి కోటి యాభై లక్షల రూపాయల విలువ ప్రోపజల్స్ ప్రభుత్వానికి పంపామని, తక్షణంగా మున్సిపాలిటీ నిధులు నుండి యాభైలక్షల రూపాయల నిధులు మంజూరు చేస్తున్నట్లు అధికారులు వెల్లడించి, నిమ్మరసం తాగించి రవిచందర్ రెడ్డి అమరణ నిరాహారదీక్షను ఇదే రోజు సాయంత్రం విరమింప జేసారు. ఈ సందర్భంగా కాలనీవాసులు కొమురరెడ్డి, నజీరొద్దీన్‌లు మాట్లాడుతూ వరద కాల్వ ముప్పు పేదల ఇండ్లకు మరోసారి తాకకుండా శాస్త్రీయంగా నిర్మాణాలు చేపట్టాలని రేపటి నుండే మున్సిపల్ నిబంధనలకు విరుద్దంగా ఎలాంటి అనుమతులు లేకుండా నాలాలపై ప్రభుత్వ ఖాళీస్థలాలలో నిర్మించిన అక్రమ ఇండ్లను తక్షణమే కూల్చి వేయాలని వారు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో వెంకటరెడ్డి, మల్లారెడ్డి, సారంగపాణి, తుమ్మేటి మహేందర్‌రెడ్డి, సాంబశివరెడ్డి, సుదాకర్, మల్లయ్యలతో పాటు పలు బిజెపి నాయకులు ఎర్రబెల్లి సంపత్‌రావు, కొలకాని రాజు, జీడి మల్లేష్, ఉడ్గుల మహేందర్, కుమార్, లక్ష్మయ్య, రవీందర్, రమణయ్య, చేరాలు, భూలక్ష్మి, సమ్మక్కలతో కాలనీకి చెందిన పలువురు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ సభను విజయవంతం చేయాలి: ఎమ్మార్పిఎస్

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** బడుగు, బలహీన దళిత వర్గాల ఆశాజ్యోతి మందకృష్ణ మాదిగ పెన్షన్ల పెంపుకై చేసే ప్రజాస్వామ్య పోరులో ఆగష్టు7న హుజురాబాద్‌లో జరిగే సభను విజయవంతం చేయాలని కరీంనగర్ జిల్లా ఎమ్మార్పిఎస్ ఇంచార్జి మంద రాజు మాదిగ ఆధ్వర్యంలో గురువారం హుజురాబాద్‌లో సన్నాహాక సమావేశం నిర్వహించారు. హుజురాబాద్, మానకొండూర్ నియోజకవర్గాలకు చెందిన ఎమ్మార్పిఎస్ నాయకులు, వికలాంగులు అన్ని వర్గాల పెన్షన్ దారులు స్వచ్ఛందంగా తరలిరావాలని మంద రాజు సమావేశంలో విజ్ఞప్తి చేసారు. రాష్ట్రంలో వికలాంగులకు అందుతున్న ఆసరా పెన్షన్ పెంపు కోసం ఆగష్టు 13న హైద్రాబాద్‌లోని ఎల్బి స్టేడియంలో నిర్వహించనున్న సింహగర్జన సభను విజయవంతం చేయాలని, అలాగే హుజురాబాద్‌లో ఈ నెల 7న జరిగే సమావేశానికి ముఖ్య అతిథిగా మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారని అధిక సంఖ్యలో ఎమ్మార్పిఎస్ బందుగణం తరలిరావాలని మంద రాజు కోరారు. వికలాంగుల ఆర్థిక భద్రతకు ఆసరా పెన్షన్ పెంపు అత్యంత అవసరమని ప్రభుత్వానికి పెన్షన్‌దారుల డిమాండ్ వినిపించాలంటే అన్ని



వర్గాల ప్రజల మద్దతుతో గళం విప్పాలని రాజు కోరారు. ఈ సన్నాహాక సమావేశంలో ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షులు తునికి వసంతం, హుజురాబాద్ మండల ఇంచార్జులు మొలుగూరి అశోక్, కో ఇంచార్జి రొంటాల రాజు, జమ్మికుంట మండల ఇంచార్జులు అంబాల రాజు, మిట్టపల్లి రాజేష్, కో ఇంచార్జి ఇల్లందకుంట మండల ఇంచార్జి ఎర్ర ఆదిత్య, వీణవంక మండల ఇంచార్జి దేవునూరి రవీందర్, విహెచ్‌పిఎస్ ఇంచార్జులు అంతడుపుల సంపత్, వడ్డెపల్లి రమేష్, మండల అధ్యక్షులు రాఘవుల శ్రీనివాస్‌లతో పాటు పలువురు ఎమ్మార్పిఎస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజకీయంలో సద్విమర్శలు ఉండాలి.. పోల్నేని

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** ఎన్నికల సమయంలోనే.. రాజకీయం చేయాలి.. ఎన్నికల అనంతరం పార్టీలకు అతీతంగా అభివృద్ధిపై దృష్టి సారించాలి. రాజకీయంగా ఎప్పుడు మాట్లాడిన సద్విమర్శలు ఉండాలి. వంకర, టింకర మాటలు మాట్లాడడం, ఎదుటివారిని నొప్పించడం రాజకీయాలలో సంస్కారం కాదు అంటూ బిఆర్‌ఎస్ పార్టీ నేత, మాజీ జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పోల్నేని సత్యనారాయణ రావు అన్నారు. నాలుగు రోజుల క్రితం రాజకీయంగా తాను మాట్లాడినప్పుడు కాంగ్రెస్ నేత ఒడితల ప్రణవ్‌బాబు సాత్వికమైన పప్పు, పచ్చిపులుసు ఆహారం తినేవాడు. రజవగుణంతో మాట్లాడుతున్నాడన్న పదజాలమే ఉపయోగించానని, పప్పు, పచ్చిపులుసు అంటే చిన్నతనం చేయడం కాదని, మాంసహారం తినే మేము రజ్వగుణంతో మాట్లాడుతున్నామని దాని భావన తప్ప. ఆయనను ఎక్కడ కూడా కించపర్చలేదని, దానికి కొంత మంది నేతలు ఇష్టానుసారంగా కారు కూతలు కూయడం, జంతువులు బొమ్మలు పెట్టడం సరైన సంస్కారం కాదని



సత్యనారాయణ రావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తాను తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఒక రాజకీయ పార్టీకి చెందిన నేతలను కించపర్చే విధంగా ఎన్నడు వంకర, టింకర మాటలు మాట్లాడలేదని ఈ విషయం హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు తెలుసని సత్యనారాయణ రావు అన్నారు. మాట్లాడిన సందర్భంలో మాట్లాడిన మాటలను బట్టి అర్థం ఉంటుందని, రాజకీయ ఉనికి కోసం చిల్లర మల్లరగా ఆరోపణలు చేయవద్దని సత్యనారాయణరావు హితవు పలికారు. బుధవారం జమ్మికుంటలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెట్టిన ప్రెస్‌మీట్ గౌరవ ప్రదంగా ఉందన్నారు. అంతేకానీ, కొంతమంది తమ ఉనికి కోసం ఎదుటివారిని దూషించినంత మాత్రాన వారి విలువలు పెరిగయన్నారు. నన్ను ఒక్కసారి దూషిస్తే.. నేను ఐదు సార్లు దూషిస్తానని సత్యనారాయణ రావు కొంత మంది అనుచితంగా ప్రవర్తించిన నేతలకు ఆయన చురకలు అంటించారు.

## హుజూరాబాద్ వార్త

# డిటిఎఫ్ రాష్ట్రనేత ఈశ్వర్‌రెడ్డికి మాతృవియోగం

**పలువురు నేతలు సంతాపం..**



**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణానికి చెందిన డిటిఎఫ్ జెఎసి నేత పల్కాల ఈశ్వర్‌రెడ్డి తల్లి పల్కాల మల్లమ్మ గురువారం తెల్లవారుజామున వరంగల్ ఎంజిఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. మల్లమ్మ పార్థివదేహాన్ని వరంగల్ నుండి వారి స్వగ్రామం శంకరపట్నం మండలంలోని గద్దపాక గ్రామంలోని వారి నివాసానికి తీసుకెళ్లారు. సామాజిక మాధ్యమాలలో మల్లమ్మ మరణవార్త తెలుసుకున్న పలువురు సామాజిక ఉద్యమకారులు, జర్నలిస్టులు, పలు రాజకీయ పార్టీల నేతలు గద్దపాక గ్రామానికి వెళ్లి మల్లమ్మ పార్థివదేహంపై పుష్పగుచ్చాలు ఉంచి నివాళులు అర్పించారు. అమె కుమారుడు జెఎసి నేత ఈశ్వర్‌రెడ్డి, వీరరాఘవరెడ్డి, రాజిరెడ్డిలతో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని వ్యక్తం చేసారు. అనంతరం మల్లమ్మ అంతిమ సంస్కారాలలో పాల్గొన్నారు. నివాళులు అర్పించిన వారిలో ప్రముఖ సీనియర్ జర్నలిస్టు ఆపునూరి సమ్మయ్య, కుడిక్యాల సురేష్‌బాబు, యండి మక్బూల్, చందు జెఎసి నేత భీమోజు సదానందం, మాజీ ఎంపిపి పోడిశెట్టి వెంకట్రాజం, వేల్పుల రత్నం, వేల్పుల ప్రభాకర్, రాంచంద్రారెడ్డి, వేలుల్ల జాన్‌వెస్లీలతో పాటు పలువురు నేతలు, నాయకులు సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు.

# ఈనెల 17న పంచాయతీ కార్మికుల మహా సభ

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**




ఈనెల 17న తేదిన సిఐటియు అనుబంధమైన గ్రామపంచాయతీ కార్మికుల అసోసియేషన్ 5వ మహాసభ హైదరాబాద్ లో జరుగుతుందని సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ అన్నారు. గురువారం హుజురాబాద్ లో డిపో క్రాస్ వద్ద హమాలి యూనియన్ ఆఫీసులో గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కమిటి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ యూనియన్ సిఐటియు అనుబంధం జిల్లా 5వ మహాసభలకు జిల్లా వ్యాప్తంగా ఉన్న కార్మికులందరూ అధిక సంఖ్యాలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. రానున్న రోజులలో గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత, మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు, పిఎఫ్, ఈఎస్ఐ, కనీస వేతనం 26 వేల రూపాయలు ప్రమాదవశాస్తూ మరణించిన కార్మికుల కుటుంబానికి 15 లక్షల ఇన్సూరెన్స్ ఇవ్వాలని అన్నారు. అర్హులైన కార్మికులందరిని సహాయ కార్యదర్శిగా నియమించాలని, రిటైర్డ్ బెనిఫిట్ కింద ఐదు లక్షల రూపాయలు చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుగ్గిల రాములు, అడపా అరవింద్, ఆకునూరు సుధాకర్, బిక్షపతి, కొలిపాక ఎల్లయ్య, ఉమా, సరోజన, ఎడ్ల శ్రావణ్, ఉమ్మడి శ్రీకాంత్, రాజు, కవిత, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు శేష జీవితాన్ని ఆనందంగా గడపాలి

**▶మంచిర్యాల డిసిపి భాస్కర్**

**▶పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీసు అధికారులు**

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

పదవీ విరమణ తరువాత శేష జీవితాన్ని సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని మంచిర్యాల డిసిపి భాస్కర్ ఆకాంక్షి ంచారు. పోలీస్ శాఖలో సుదీర్ఘ కాలం పాటు విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన అదనపు డిసిపి అడ్మిన్ సి.రాజు, ఇన్‌స్పెక్టర్ ఎన్.నరేష్‌బాబు, ఆర్ఎస్ఐ జె.సమ్మయ్యలను రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో గురువారం ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథిగా మచిర్యాల డిసిపి భాస్కర్ హాజరై పదవీ విరమణ పొందుతున్న ముగ్గురు పోలీసు అధికారులు వారి కుటుంబ సభ్యులతో కలిపి శాలువా కప్పి, పూలమాలలు వేసి సత్కరించి, జ్ఞాపికలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ గతంలో పోలీసు వ్యవస్థ అత్యంత క్లిష్ట పరిస్థితులల్లో సంఘ విద్రోహశక్తులతో పోరాడి కీలకంగా విధులను నిర్వర్తించి ప్రస్తుతం పోలీసు వ్యవస్థ ప్రశాంతంగా ఉండడానికి గల కారణమైన అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. సుదీర్ఘ కాలం పాటు పోలీసు వ్యవస్థను సేవలందించి పదవీ విరమణ పొందుతున్నందుకు ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు. పోలీసులు సక్రమంగా విధులను నిర్వర్తించడానికి కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతగానో ఉంటుందని,



వారి తోడ్పాటు వల్లనే విధులను నిర్వర్తించి ఉన్నత స్థానాలకు ఎదగగలరని తెలియజేశారు. పదవీ విరమణ పొందిన వీరు ఆరోగ్యాల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు. ఎటువంటి అవసరం ఉన్న కమీషనరేట్ పోలీసు వ్యవస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. పదవి విరమణ పొందిన అధికారులను ప్రభుత్వ వాహనంలో ఇంటి వరకు సాగనంపారు. ఈ కార్యక్రమంలో 13వ బెటాలియన్ కమాండెంట్ మూర్తి, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి మల్లారెడ్డి, ట్రాఫిక్ ఎసిపి శ్రీనివాస్, ఎఆర్ ఎసిపి ప్రతాప్, ఎఓ శ్రీనివాస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్‌లు దామోదర్, మల్లేషం, శ్రీనివాస్, వామన మూర్తి, సూపరింటెండెంట్‌లు ఇంద్ర సేనా రెడ్డి, సంధ్య, మనోజ్ కుమార్, సిసి హరీష్, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచలింగం, స్వామి తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త

## రాష్ట్రపతి భవన్‌ని సందర్శించిన గాయత్రి విద్యార్థులు

పెద్దపల్లి, ప్రభాతవార్త:




హైదరాబాద్‌లోని చారిత్రాత్మకమైన రాష్ట్రపతి భవన్‌ను పెద్దపల్లి గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు గురువారం సందర్శించారు. ఈ సందర్శన సందర్భంగా విద్యార్థులు రాష్ట్రపతి భవన్ చరిత్ర, నిర్మాణ శైలి, ఇందులో ఉన్న ముఖ్యమైన సదుపాయాల గురించి తెలుసుకున్నారు. అక్కడి గైడ్‌ల సహాయంతో వారికి ప్రాంగణంలోని ప్రధాన హాల్స్, సమావేశ మందిరాలు, రాష్ట్రపతి అధికారిక కార్యక్రమాలు నిర్వహించే ప్రదేశాలపై పూర్తి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ భారత రాష్ట్రపతి అధికారిక నివాసాల్లో ఒక్కటెన ఈ భవన సముదాయం విద్యార్థుల్లో జాతీయ గౌరవాన్ని, ప్రజాస్వామ్య పరిరక్షణపై అవగాహనను పెంపొందించేందుకు ఒక అద్భుతమైన వేదికగా నిలిచిందన్నారు. ఈ సందర్శన ఏర్పాట్లు చేయడంలో సహకరించిన అధికారులకు, రాష్ట్రపతి భవన్ సిబ్బందికి గాయత్రి విద్యానికేతన్ యాజమాన్యం తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్శనలో కరెస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, దీపిక, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ స్కాలర్ షిప్‌లను విడుదల చేయాలి

**-ఎఐఎస్‌బి రాష్ట్ర కన్వీనర్ హకీం నవీద్**

**-ఈర్ల రామచందర్‌తోపాటు 50 మంది ఎఐఎస్‌బిలో చేరిక**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ స్కాలర్ షిప్‌లను విద్యార్థులకు వెంటనే విడుదల చేయాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ (ఎఐఎఫ్‌బి) అనుబంధ విద్యార్థి సంఘం అయిన అఖిల భారత విద్యార్థి బ్లాక్ (ఎఐఎస్‌బి) రాష్ట్ర కన్వీనర్ హకీం నవీద్ అన్నారు. రామగుండంకు చెందిన ఈర్ల రామచందర్ ఎఐఎస్‌బి రాష్ట్ర నాయకులు అతికం రాజశేఖర్ నేతృత్వంలో సుమారు 50 మందితో కలిసి ఎఐఎస్‌బిలో చేరారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గురువారం ఎఐఎస్‌బి రాష్ట్ర కన్వీనర్ హకీం నవీద్ వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంగా సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో ఉన్న సమస్యలను, ప్రభుత్వ



పాఠశాలలున్న సమస్యలను పరిష్కరించాలని, అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీ ఉన్నటువంటి జూనియర్ లెక్చరర్ల పోస్టులను భర్తీ చేయాలని, ఫీజు నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు పరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కలివేణి కోటేష్, శివ కృష్ణ, లడ్డు, విక్రం, రమేష్, సయ్యద్ తదితరులున్నారు.

## శేష జీవితం ఆనందంగా గడపాలి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



ఉద్యోగ విరమణ అనంతరం శేష జీవితం ఆనందంగా గడపాలని ఐఎన్‌టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ అన్నారు. ఉద్యోగ విరమణ పొందిన ఐఎన్‌టియుసి ఫిట్ సెక్రటరీ గునిగంటి వెంకటస్వామిని సింగరేణి ఓసిపి 1 ఆపరేషన్ సైట్ ఆఫీస్‌లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, పూలమాలలు వేసి సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. సింగరేణిలో, ఐఎన్‌టియుసిలో ఆయన సేవలను కొనియాడారు. శేష జీవితం ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్ రెడ్డి, సలీం, ఎండి.ఆరిఫ్, తోకల ప్రవీణ్ రెడ్డి, పార్వతి సతీష్ కుమార్, పాసరతి రాజన్న, రంగు దిలీప్, ఎండి.మజార్, కిరణ్, తిరుమలేష్, శంకర్, పులి రాజు, చుంచుకొమురయ్య, జంజర్ల తిరుపతి, రేండ్ల కుమారస్వామి తదితరులున్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే


సుల్తానాబాద్, ప్రభాతవార్త:



సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని గాంధీనగర్ కు చెందిన పద్మశాలి కులస్తుడైన రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి గోలి భూమయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను గురువారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమనరావు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయి సాయిరి మహేందర్, మృతుని భార్య లక్ష్మక్క, కొడుకులు వెంకటేశ్వర్లు , రాజు కుటుంబ సభ్యులు ఉన్నారు

## మంత్రికి సింగరేణి మాదిగ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ వినతి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు సింగరేణి మాదిగ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సొప్పదండి దుర్గాప్రసాద్, అధ్యక్షులు బొంకూరి మోహన్ గురువారం వినతి పత్రాన్ని సమర్పించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉద్యోగాలల్లో ఎస్సీ వర్గీకరణ ప్రమోషన్ అమలు చేస్తుందని, అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎస్సీ వర్గీకరణ ప్రమోషన్‌లను సింగరేణిలో అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనికి మంత్రి స్పందిస్తూ త్వరలోనే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి జీవో ద్వారా అమలు చేయిస్తామని హామీ ఇచ్చారని వారు తెలిపారు.

## బదిలీపై వెళ్తున్న ఏపీఎం లత మంగేశ్వరికి ఘన సన్మానం

ఓదెల ప్రభాతవార్త:

ఓదెల మండలంలో అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ గా పనిచేస్తున్న మెండి లతామంగేశ్వరి 2017 వ సంవత్సరంలో ఓదెల ఏపిఎం గా బాధ్యతలు చేపట్టి 31 జూలై 2025 గురువారం బదిలీపై రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం ఏపీఎంగా బదిలీపై వెళుతున్న సందర్భంగా మండలంలోని గ్రామ సమైక్యల అధ్యక్షులు గ్రామ సంఘం అసిస్టెంట్లు, సిబ్బంది అందరూ కలసి ఏపియం లత మంగేశ్వరి ని శాలువాలతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సురేంద్ర, రాము, కావాటి రాజు యాదవ్ సీసీలు మారెళ్ళ శ్రీనివాస్, మల్లయ్య, కొమురయ్య, విజయ రాజకుమారి, స్త్రీనిధి మేనేజర్ ప్రభాకర్ ,పవన్, భవాని, రమేష్, రాము మండల సమైక్య పాలకవర్గ సభ్యులు ఆలేటి స్వప్న రెడ్డి , పి.అనూష, జె అనూష, విఓ అధ్యక్షురాల్లు, వివోఏ లు పాల్గొన్నారు



# క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు లభిస్తుంది

**ముగిసిన నవోదయ రీజినల్ ఖో ఖో పోటీలు విజేతలకు బహుమతులు అందజేసిన జిల్లా కలెక్టర్ పమేల సత్పతి**



**చొప్పదండి ప్రభాతవార్త,** విద్యార్థులు క్రీడారంగంలో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని జిల్లా కలెక్టర్ పమేలసత్పతి అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని పీఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయంలో హైదరాబాద్ రీజినల్ ఖో ఖో పోటీల ముగింపు సందర్భంగా విజేతలకు బహుమతులను ప్రధానం చేసి మాట్లాడారు నవోదయ విద్యాలయాలలో అందిస్తున్న విద్యా ప్రమాణాలు నాణ్యత తో కూడుకొని ఉన్నాయని అన్నారు ఈ క్రీడా పోటీలలోతెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ రాష్ట్రాలలోని నవోదయ విద్యాలయాల సమితి విద్యార్థులు పాల్గొన్నారు బాలురు అండర్ 14 విభాగంలో బీదర్ నవోదయ ప్రథమ స్థానం కైవసం చేసుకోగా ద్వితీయ స్థానాన్ని కృష్ణ జిల్లా నవోదయ కైవసం చేసుకున్నారు బాలికలు అండర్ 14 విభాగంలో కృష్ణ జిల్లా నవోదయ మొదటి స్థానాన్ని కైవసం చేసుకోగా ద్వితీయ స్థానాన్ని చిమ్మిడ్గా నవోదయ కేవలం చేసుకున్నారు బాలురు అండర్ 17 విభాగంలో ప్రథమ స్థానాన్ని బీదర్ నవోదయ కవచం చేసుకోగా ద్వితీయ స్థానాన్ని తూముకూర్ కైవసం చేసుకున్నారు బాలికల విభాగంలో ప్రథమ స్థానాన్ని బీదర్ నవోదయ కైవసం చేసుకోగా ద్వితీయ స్థానాన్ని కృష్ణ జిల్లా నవోదయ కేవలం చేసుకున్నారు. బాలుర అండర్ 19 విభాగంలో బీదర్ ప్రథమ స్థానాన్ని కడప ద్వితీయ స్థానాన్ని పొందారు బాలికల విభాగంలో ప్రథమ స్థానాన్ని ఖమ్మం నవోదయ క్యాన్సర్ చేసుకోగా ద్వితీయ స్థానాన్ని బీదర్ నవోదయ కైవసం చేసుకున్నారు వీరందరికీ జిల్లా కలెక్టర్ పమేల సత్పతి బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో నవోదయ విద్యాలయాల ప్రిన్సిపల్ మంగతాయారు మండల తహసిల్దార్ వి నవీన్ కుమార్ మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు ఎంపీడీవో వేణుగోపాలరావు నాలుగు రాష్ట్రాల నవోదయ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

చొప్పదండి వార్త



## మల్యాల ఐకెపి ఎపిఎం గా దేవరాజ్

**మల్యాల, ప్రభాతవార్త**



మల్యాల మండల ఐకెపి ఎపిఎం గా ఏ, దేవరాజ్ నియమితులయ్యారు, ఈ మేరకు ఆయన గురువారం బాధ్యతలు చేపట్టారు, ఇక్కడ పనిచేసిన ఏపి ఎం జిని రాజయ్య కథలాపూర్ మండలానికి బదిలీ అయ్యారు, కాగా నూతనంగా నియమితులైన దేవరాజ్ మల్లాపూర్ నుండి మల్యాల కు బదిలీ అయ్యారు,

## ఘనంగా కొలిమికుంట కార్యదర్శి పదవి విరమణ

**చొప్పదండి తర్వాత వార్త,**



మండల పరిధిలోని కొలిమికుంట గ్రామంలో సెక్రటరీ పిన్నింటి లీలాదేవి పదవి విరమణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ తాళ్ళపల్లి సుజాత శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువా తో సన్మానించి మెమెంటో అందచేశారు. అనంతరం మాట్లాడుచు గత సంవత్సర కాలంలో కొలిమికుంట గ్రామ ప్రజల కు అందించిన సేవలను ప్రశంసించారు..ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ తోట కోటేష్, మాజీ సర్పంచ్లు నేరుమట్ల మల్లేశం, చొక్కల్ల కనకయ్య,తాజా మాజీ ఉప సర్పంచ్ సత్తు తిరుపతి, నాయకులు సత్తు శ్రీనివాస్, సత్తు నర్సయ్య, చొక్కాల ఆశాలు, మల్యాల మహేందర్,ఆవుల రమేష్, పెరుమండ్ల వెంకట్రాజం, ఆకుల సురేష్, సత్తు పరిశరాములు, సత్తు తిరుపతి, పోగుల రమేష్,తుమ్మ ప్రశాంత్, చొక్కాల కన్నయ్య, చొక్కాల తిరుపతి, పొత్తూరి తిరుపతి, వల్లూరి శంకర్, బట్కూరి తిరుపతి,రవి గ్రామ పంచాయతీ సిబ్బంది హరీష్,రాజమోళి,శ్రీను,మదునయ్య,ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

## సెంట్రల్ లైటింగ్ పనులు తొందరగా పూర్తి చేయాలి

**జనసేన యువత జిల్లా ప్రధాన కార్యదర్శి శివారెడ్డి చల్ల**



**చొప్పదండి ప్రభాతవార్త,** చొప్పదండి పట్టణంలో అభివృద్ధి పనులలో భాగంగా చేపట్టిన సెంట్రల్ లైటింగ్ పనులను తక్షణమే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని జనసేన జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి శివారెడ్డి చల్ల అధికారులను ప్రజాప్రతినిధులను కోరారు ఈ మేరకు ఆయన మాట్లాడుతూ 2023 శాసనసభ ఎన్నికలకు ముందుగా హడావుడిగా పనులను ప్రారంభించారని రెండు సంవత్సరాలు గడిచిన పనులు తొందరగా పూర్తి కావడం లేదని అన్నారు పనులు నాణ్యతతో పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు

## వెదురు గట్టలో పౌర హక్కుల దినోత్సవం

**చొప్పదండి ప్రభాతవార్త,**



మండల పరిధిలోని వెదురు గట్ట గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దళితవాడలో సమా వేశాన్ని నిర్వహించగా పలువురు పాల్గొని సమస్యలపై ప్రస్తా వించారు ఈ కార్యక్రమంలో నాయబ్ తహసిల్దార్ వి శ్రీనివాస్ మండల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ త్రిపాల్ సింగ్ మాజీ ఎంపీపీ చిలక రవీందర్ దళిత సంఘం నాయకులు చిలుక సతీష్ పలువురు అంబేద్కర్ సంఘం నాయకులు దళిత సంఘం నాయకులు పాల్గొన్నారు

## కొండగట్టు అంజన్నకు అష్టోత్తర కలశాభిషేకం

**మల్యాల, ప్రభాతవార్త**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో శ్రావణ సప్తహ ఉత్సవాల ముగింపు సందర్భంగా గురువారం అర్చకులు శ్రీ స్వామివార్లకు అష్టోత్తర కలశాభిషేకాన్ని నిర్వహించారు, కార్యక్రమంలో కొండగట్టు ఆలయ ఈవో శ్రీకాంత్ రావు, పర్యవేక్షకులు సునీల్ కుమార్, చంద్రశేఖర్, హరిహరనాథ్, దేవాలయ ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వరరావు ,ఆల అర్చకులు పాల్గొన్నారు

## విద్యార్థులకు పౌష్టికమైన ఆహారం అందించాలి

-- ఎంపిడివో బాబు



**కమలాపూర్, ప్రభాత వార్త:** వసతి గృహంలోని విద్యార్థులకు పౌష్టికమైన ఆహారాన్ని అందించాలని మండల అభివృద్ధి అధికారి గుండె బాబు హాస్టల్ వార్డెన్ కు సూచించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు కమలాపూర్ మండల కేంద్రంలో ఉన్న బిసి హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందించే ఆహార పదార్థాలు, బియ్యం, కూరగాయల నాణ్యతను పరిశీలించారు. ఉల్లిగడ్డలు పాడయిపోయి ఉండటంతో వార్డెన్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వాటిని వెంటనే తొలగించి, కొత్తవి కొనుగోలు చేయాలని వార్డెన్ కట్టయ్యకు తెలిపారు. అదే విధంగా వసతి గృహంలోని గదులు, పరిసర ప్రాంతాల పరిశుభ్రతను పరిశీలించారు. టాయిలెట్లు పరిశుభ్రంగా ఉంచాలని, నీరు నిల్వ లేకుండా రిపేర్లు చేయించాలన్నారు. హాస్టల్ ఆవరణలో చెత్తను తొలగించాలని, విద్యార్థులకు వాలీబాల్, షటిల్ వంటి ఆటల కోసం కోర్టులు ఏర్పాటు చేయాలని చెప్పారు. పరిసరాల పరిశుభ్రతను పాటించాలని, విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతను మెరుగుపరచాలని, కాలం చెల్లిన వంట సామాగ్రి వాడరాదన్నారు. మెనూ ప్రకారం వేడిగా ఉన్న తాజా భోజనం అందించాలన్నారు. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడానికి కట్టుబడి ఉన్నామని, ఈ దిశగా అందరూ కృషి చేయాలన్నారు. ఈ తనిఖీలో ఏపీఓ రమేష్, వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు.

## జ్ఞాన సరస్వతి ఆలయానికి కదంబం మొక్క బహుకరణ

**చొప్పదండి ప్రభాతవార్త,**



చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయానికి అమ్మవారికి ఇష్ట మైన కదంబం మొక్కను చొప్పదండి పట్టణానికి చెంది దుబాయిలో స్థిరపడిన కొండ శ్రీనివాస్ అందజేశారు ఈ మేరకు ఆలయ అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవ్య కుమారులకు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉంటే మానసిక పరివర్తన ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో జ్ఞాన సరస్వతి ఆలయ గో సంరక్షకులు కైరి మల్లేశం తదితరులు పాల్గొన్నారు

## గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రేమ్ చంద్ జయంతి వేడుకలు

**కమలాపూర్, ప్రభాత వార్త:** కమలాపూర్ మండలం గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్రీయ భాష హిందీ ప్రముఖ రచయిత ప్రేమ్ చంద్ జయంతి వేడుకలుపాఠశాలలో విద్యార్థిని, విద్యార్థుల సమక్షంలో నిర్వహించారు. ఈ జయంతి ఉత్సవానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్. సంధ్యారాణి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ భాష హిందీ కోసం ఎనలేని సేవ చేసిన మహనీయులు అని, తాను తన జీవితంలో ఎన్నో కష్టాలు అనుభవించి బీద కుటుంబంలో జన్మించినప్పటికి చాలా రచనలు చేయడం జరిగిందని అన్నారు. భాషకు ఎనలేని సేవ చేసినటువంటి మహనీయులు అని కొనియాడారు. హిందీ భాష ఉపాధ్యాయులు నాగుల భిక్షపతి మాట్లాడుతూ రాష్ట్ర భాష హిందీ ఆధునిక రచయిత ప్రేమ్‌చంద్ 125వ జయంతి పాఠశాలలో జరుపుకోవడం చాలా అవసరం అన్నారు. ప్రతి ఒక్కరు హిందీ మాట్లాడడం నేర్చుకోవాలని, భవిష్యత్తులో హిందీ భాష మనకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నరసింహాచార్య, రామచంద్ర మూర్తి, విష్ణు ప్రియ, భాస్కర్, మాధురి తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో స్పాట్ అడ్మిషన్లు

**చొప్పదండి ప్రభాతవార్త,**

చొప్పదండి మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలోని ఆదర్శ పాఠశాల కళాశాలలో నేటి నుండి స్పాట్ అడ్మిషన్లను నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ నిమ్మల సుధాకర్ తెలిపారు ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ సంవత్సరాలలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నామని తెలిపారు మరిన్ని వివరాలకు ధ్రువీకరణ పత్రాలతో ఆదర్శ పాఠశాలల్లో సంప్రదించాలని కోరారు ఈ అవకాశాన్ని అర్హులైన విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు

# అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులయ్యే కాంగ్రెస్‌లో చేరికలు

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- కాంగ్రెస్ పార్టీలో పలువురు మహిళల చేరిక**

వేములవాడ, ప్రభాతవార్త.

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులయ్యే కాంగ్రెస్‌లో చేరుతున్నారని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ అర్బన్ మండల బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు నాగారం కనకవ్వ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో 50 మంది మహిళలతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను ప్రతీ కార్యకర్త ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. కొత్త పాత అనే తేడా లేకుండా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల వారికి అండగా ఉంటుందని తెలిపారు.



గెలిచిన నాటి నుంచి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని, ప్రజా సేవ చేయాలనుకునే వారు కాంగ్రెస్ పార్టీలోకి రావాలని అన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## అభిమానం చాటుకున్న ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుడు

ప్రభాతవార్త కొనారావుపేట



కొనరావుపేట మండలం పల్లిమక్త గ్రామానికీ చెందిన నాయిని నరహరి లావణ్య దంపతులు ఇందిరమ్మ ఇల్లుకు కడప పెట్టుకుని శుభ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చిత్రపటాలతో కార్యక్రమాన్ని జరుపుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఇల్లు లేకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వంలోని ఇందిరమ్మ రాజ్యంలో తమకు ఇల్లు మంజూరి అయ్యిందని, చాలా సంవత్సరాల ఎదురు చూపుల తర్వాత స్వంత ఇంటి కల నెరవేరడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఇల్లు నిర్మాణ దశలో ఉండి ప్రస్తుతం ఇళ్లు కడప పెట్టుకున్న సందర్భంగా పూజా కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారి చిత్రపటంతో తమ అభిమానాన్ని చాటుకున్నారు..ప్రజా ప్రభుత్వంలో తమకు అన్ని రకాల పథకాలు అందుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు

## విద్యార్థులు సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలి

చందుర్తి,జూలై31: ప్రభాత వార్త:



విద్యార్థులు సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని జన విజ్ఞాన వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యవస్థాపకుడు సీ,రామరాజు అన్నారు. బుధవారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చందుర్తి మండలం, ఆశిరెడ్డిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో "మొబైల్ ఫోన్ల అనర్థాలు, శాస్త్రీయ దృక్పథం"అనే అంశంపై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల దశలో బాగా చదవాలని సూచించారు.నిత్యం మొబైల్ ఫోన్ వినియోగించడం వలన మానసిక, శారీరక సమస్యలు వస్తాయని పేర్కొన్నారు. చదువుల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలంటే మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలన్నారు. సమాజంలోని వ్యక్తుల పట్ల గౌరవ మర్యాదలు కలిగి ఉండాలి సూచించారు.పాఠశాలలో ఉపాధ్యాయుల చెప్పిన అంశాలను బాగా అర్థం చేసుకుంటూ ఉత్తమ పౌరులు ఎదగాలన్నారు. విద్యార్థులు మూఢనమ్మకాలను పాటించద్దన్నారు. శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకుంటూ ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రజిత, ఉపాధ్యాయులు సంపతి రమేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

## కోనరావుపేట వడ్డెర కాలనీలో పలువురికి డెంగ్యూ లక్షణాలు

**-కదిలిన వైద్య బృందం**

ప్రభాతవార్త కొనరావుపేట:



కోనరావుపేట మండల కేంద్రంలోని వడ్డెర కాలనీలో డెంగ్యూ లక్షణాలు పలువురికి కనిపించడంతో కోనరావుపేట వైద్య బృందం సర్వే చేపట్టారు. వడ్డెర కాలనీలో జ్వరాలతో బాధపడుతున్నా రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించగా పలువురికి డెంగ్యూ లక్షణాలు కనిపించడంతో పైరేత్రిమ్ ద్రావం స్ప్రే చేయడం ఇంటింటా ఫీవర్ సర్వే చేశారు జ్వరంతో బాధపడుతున్న వారికి కోనరావుపేట వైద్యాధికారి వేణుమాధవ్ ఆధ్వర్యంలో రక్త పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ రషీద్ సిబ్బంది ఫయాజ్ సరిత ఆశ వర్కర్లు ఉన్నారు.

## చందుర్తి ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ

చందుర్తి,జూలై 31: ప్రభాతవార్త:



చందుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం డి ఎం హెచ్ ఓ రజిత ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆరోగ్య కేంద్రంలోని పలు రికార్డులను పరిశీలించారు. సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు, సిబ్బంది అందుబాటులో ఉంటూ అప్రమత్తతో విధులు నిర్వహించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవాలు జరిగేటట్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో డెంగ్యూ నియంత్రణకు కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంపత్ కుమార్, సూపర్వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్ర దేవాలయం వారి హుండీ లెక్కింపు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త;

జిల్లా కేంద్రంలో విద్యానగర్ శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయము హుండీ లెక్కింపు చేశారు హుండీ లెక్కింపు లో భాగంగా రూపాయలు 59,240=00 సమకూరినట్లు ఆలయ ఈవో యస్. సురేందర్ గారు మరియు పర్యవేక్షణ అధికారి యం. రాజమోగిలి జగిత్యాల డివిజన్ గారు తెలిపారు హుండీల లెక్కింపులో ఆలయ ఛైర్మెన్ అశోక్ రావు అర్చకులు రంజిత్ కుమార్, విజయ్ కుమార్ మరియు ఆలయ సిబ్బంది భక్తబృందం పాల్గొన్నారు.



# వేములవాడ వార్త

## మోసపూరిత ఫోన్ కాల్స్‌ను నమ్మకండి

**-మాజీ జెడ్పీటిసి నాగం కుమార్**

చందుర్తి జులై 31 ప్రభాతవార్త



డబ్బులు కావాలని తన పేరుతో తప్పుడు ఫోన్ కాల్స్ తో కొంతమందిని ఇబ్బంది పెడుతున్నారని నకిలీ ఫోన్ కాల్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చందుర్తి మాజీ జెడ్పిటిసి సభ్యులు నాగం కుమార్ అన్నారు, చందుర్తి మాజీ జెడ్పిటిసి తోపాటు మండలంలో తన స్నేహితులకు, బంధువులకు జెడ్పిటిసి బ్యాంకులో డబ్బులు చెల్లించడం లేదని మీరు గ్యారంటీగా ఉన్నారని తప్పుడు ఫోన్ కాల్స్ రావడంతో నాగం కుమార్ గురువారం చందుర్తి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు, ఈ సందర్భంగా నాగం కుమార్ మాట్లాడుతూ తన పేరుతో డబ్బులు చెల్లించాలని కొంతమంది నకిలీ ఫోన్ కాల్స్ తో ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఎవరు కూడా రెస్పాండ్ కావద్దని డబ్బులు చెల్లించడం, ఓటిపి చెప్పడం చేయవద్దని పిలుపునిచ్చారు, 7661902708 99483 71279,8467973076 ఫోన్ నెంబర్ల తోపాటు మరో 10 నెంబర్ల ద్వారా మండలంలో పలువురికి ఫోన్ చేస్తూ డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేయడంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల దగ్గర పడుతున్న నేపథ్యంలో మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ ను రాజకీయంగా దెబ్బతీసేందుకు కొంతమంది ఫేక్ కాల్స్ తో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపణ వస్తున్నాయి . ఈ సందర్భంగా ఎస్ ఐ రమేష్ మాట్లాడుతూ నకిలీ ఫోన్ కాల్స్ పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

## కోనరావుపేట వడ్డెర కాలనీలో పలువురికి డెంగ్యూ లక్షణాలు

**-కదిలిన వైద్య బృందం**

ప్రభాతవార్త కొనరావుపేట:



కోనరావుపేట మండల కేంద్రంలోని వడ్డెర కాలనీలో డెంగ్యూ లక్షణాలు పలువురికి కనిపించడంతో కోనరావుపేట వైద్య బృందం సర్వే చేపట్టారు. వడ్డెర కాలనీలో జ్వరాలతో బాధపడుతున్నా రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించగా పలువురికి డెంగ్యూ లక్షణాలు కనిపించడంతో పైరేత్రిమ్ ద్రావం స్ప్రే చేయడం ఇంటింటా ఫీవర్ సర్వే చేశారు జ్వరంతో బాధపడుతున్న వారికి కోనరావుపేట వైద్యాధికారి వేణుమాధవ్ ఆధ్వర్యంలో రక్త పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ రషీద్ సిబ్బంది ఫయాజ్ సరిత ఆశ వర్కర్లు ఉన్నారు.

## చేయూత పెన్షన్ దారుల గ్రామ కమిటీ ఎన్నిక

ప్రభాతవార్త కోనరావుపేట:



కోనరావుపేట మండల కేంద్రంలో చేయూత పెన్షన్ దారుల గ్రామ కమిటీ ఎన్నికను ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి ఎలగందుల బిక్షపతి ఎన్నికలు చేసినట్లు తెలిపారు అధ్యక్షురాలిగా అంజలి ఉపాధ్యక్షురాలుగా భాగ్యలక్ష్మి ప్రధాన కార్యదర్శిగా మార్గం ప్రమీల కార్యదర్శిగా ఆమోదలక్ష్మీ సుమలత ఆముదశివాణి కార్యవర్గ సభ్యులుగా ఉమా రేష్మ మాధవి భాగ్య ప్రమీల ఎన్నికయ్యారు

## ఉచితంగా కృత్రిమ చెయ్యి అమరిక



రామగిరి ప్రభాతవార్త

లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ ఆధ్వర్యంలో మంథని ప్రాంతానికి చెందిన సయ్యద్ హుస్సేన్ కు బుధవారం రోజు సెంటినరీ కాలనీలో కృత్రిమ చెయ్యి ని అమర్చారు. సయ్యద్ హుస్సేన్ కు కొన్ని సంవత్సరాల క్రితం ప్రమాదవశాత్తు జరిగిన యాక్సిడెంట్లో తన కుడి చేతిని తొలగించడం జరిగింది.లయన్స్ క్లబ్ ద్వారా కృత్రిమ చెయ్యి ను అమరుస్తారని విషయం తెలుసుకొని తమ మిత్రుడు గుండం సురేష్ ద్వారా లయన్స్ క్లబ్ డైరెక్టర్ డాక్టర్ శరణ్య యాదవ్ దృష్టికి తీసుకువెళ్లారు.ఆమె లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని చెందిన పాస్ట్ జోనల్ చైర్మన్ రాజేందర్ ను ఈ విషయమై సంప్రదించి సయ్యద్ హుస్సేన్ వివరాలు, వారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని వివరించి సహాయం చేయాలని కోరారు.వెంటనే సానుకూలంగా స్పందించి నెల క్రితం చేతి కొలతలు తీసుకొని తయారుచేసి బుధవారం రోజు ఉచితంగా కృత్రిమ చెయ్యి ను అమర్చడం జరిగిందని తెలిపారు.దీనిలో ముఖ్య పాత్ర పోషించిన లయన్స్ పాస్ట్ జోనల్ చైర్మన్ రాజేందర్ , డాక్టర్ శరణ్య యాదవ్ లకు ధన్యవాదాలు తెలిపారు.ఇంకా ఎవరైనా కృత్రిమ కాలు, చెయ్యి అవసరం ఉన్న వారు తమని సంప్రదించాలని కోరారు. సయ్యద్ హుస్సేన్ మాట్లాడుతూ తన యొక్క పరిస్థితి అర్థం చేసుకొని తనకు ఉచితంగా కృత్రిమ చెయ్యి అమర్చడానికి సహాయం చేసిన డాక్టర్ శరణ్య యాదవ్,రాజేందర్ లకు, లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ డైరెక్టర్ గంట వెంకటరమణ రెడ్డి తో పాటు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ మేకల మారుతి యాదవ్,గుండం సురేష్,బాలరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ కార్యక్రమాలపై సమీక్షా సమావేశం



రామగిరి ప్రభాతవార్త

అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ గని సంక్షేమాధికారితో పాటు ఏరియా పర్సనల్ విభాగం అధికారులతో సంక్షేమ కార్యక్రమాలపై గురువారం జీ.యం. కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశానికి అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు హాజరై దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో భాగంగా ముందుగా గని సంక్షేమాధికారి వివిధ కారణాలతో ఉద్యోగ విరమణ పొందిన విశ్రాంత ఉద్యోగులకు సంబంధించిన టర్మినల్ బెనిఫిట్స్, కారుణ్య నియామక ఉద్యోగాల కల్పన, పదోన్నతులు, క్రమశిక్షణచర్యలు, గైర్హాజరు ఉద్యోగుల వివరాలు మొదలగు అంశాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరాలు అందించారు. తదుపరి జీ.యం. మాట్లాడుతూ సంక్షేమానికి సంబంధించి దరఖాస్తులు స్వీకరించిన వెంటనే తగినచర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా టర్మినల్ బెనిఫిట్స్ చెల్లింపులు, కారుణ్య నియామక ఉద్యోగాల కల్పనలో జాప్యం కాకుండా చూడాలన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం విశ్రాంత ఉద్యోగులకు అమలు చేస్తున్న వైద్యసేవల పథకానికి సంబంధించి విశ్రాంత ఉద్యోగులకు అవగాహన కల్పించి దరఖాస్తులు అందజేసేవిధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉద్యోగుల సంక్షేమం పట్ల సంక్షేమాధికారులు అంకిత భావంతో పనిచేయాలని కోరారు. గ్రాట్యుటీ, సి.ఎం.పి.ఎఫ్. నామినేషన్ పత్రాలు ఉండేలా చూసుకోవాలన్నారు. ఉద్యోగుల సర్వీసు విషయాలకు సంబంధించి పలు సలహాలు, సూచనలు అందించారు.ఈ సమావేశంలో పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డివై పి.యం వి.సునీల్ ప్రసాద్, సీనియర్ పిఓలు పి.రాజేశం, ఎల్.రవిచంద్ర, సంక్షేమ అధికారి మధు తదితరులు పాల్గొన్నారు.



## యువ న్యాయవాదులు సద్వినియోగం చేసుకోవాలి



మంథని ప్రభాతవార్త

టిపిసిసి ఆధ్వర్యంలో యువ న్యాయవాదులు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పరీక్షకు హాజరయ్యే వారికి అందించే ఆన్లైన్ గైడెన్స్ ను సద్వినియోగం చేసుకోవాలని టి పి సి సి రిజల్ట్స్ కన్వీ నర్ వరలక్ష్మి కోరారు. గురువారం మంథని బార్ అసోషియేషన్ లో టిపిసిసి లీగల్ సెల్ కన్వీనర్ శ్రీమతి యం.వరలక్ష్మి ఆధ్వర్యంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పరీక్ష హాజరు కానున్న యువ న్యాయ వాదులకు ఫ్రీ ఆన్లైన్ గైడెన్స్ కు సంబంధించిన పోస్టర్,బ్రోచర్ ఆవిష్కరణ చేశారు. పిపిసిసి లీగల్ సెల్ ఆధ్వర్యంలో అందిస్తున్న ఈ సమాచారాన్ని ప్రతి ఒక్కరు యువ న్యాయవాది సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అధ్యక్షుల కె.వి.ఎల్.ఎన్ హరిబాబు,సింగరేణి సంస్థ అడిషనల్ స్టాండింగ్ కౌన్సిల్ సి.రమణ్ కుమార్ రెడ్డి,లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ బంద మాధురి,న్యాయ వాదులు డి.విజయ్ కుమార్,ఆర్ల నాగరాజు,శశిభూషణ్ కాచె,షభానా,వ్యాస్ కుమార్ పాల్గొన్నారు,

## ఓటు హక్కు పై అవగాహన కలిగి ఉండాలి



మంథని రూరల్ ప్రభాతవార్త

ఓటు హక్కు పై విద్యార్థి దశ నుండే ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని కాకతీయ పాఠశాల ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మంథని పట్టణం ప్రముఖ పాఠశాల కాకతీయ ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల పట్ల అవగాహన కల్పించారు. పాఠశాలలోని విద్యార్థులకు ఎన్నికలు నిర్వహించి, స్కూల్ హెడ్ బాయ్, హెడ్ గర్ల్, స్పోర్ట్స్ సెక్రటరీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించి విద్యార్థుల ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి సీనియర్ న్యాయవాది రఘోత్తం రెడ్డి పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రజాస్వామ్య స్ఫూర్తి భావి తరాలకు అందించడం ఎంతో అవసరమని ఓటు హక్కు గొప్పతనని ఆయన వివరించారు. ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే పాఠశాలలో ఓటు హక్కు పైన అవగాహన కలిగి ఉండడం అత్యంత అవసరమని, ప్రపంచంలో భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య దేశం అని, ఇంత గొప్ప ప్రజాస్వామ్య దేశంలో ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు పైన అవగాహన కలిగి ఉండాలని ఆయన పేర్కొన్నారు. కాకతీయ పాఠశాలలో ఆల్ రౌండ్ డెవలప్మెంట్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులలోని నాయకత్వ లక్షణాలను గుర్తించడానికి ఎన్నికల నిర్వహించడం జరిగిందని ఆయన వివరించారు. కౌంటింగ్ అనంతరం స్కూల్ హెడ్ బాయ్ గా సాయిరాం రెడ్డి, హెడ్ గర్ల్ గా ధన శ్రీ, స్పోర్ట్స్ సెక్రటరీగా వరుణ్, డిసిప్లిన్ కమిటీ మెంబర్ గా శ్రీనిధి ఎన్నికైనట్లు ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రవి కిరణ్ రెడ్డి, ఈ శ్రావణ్ రెడ్డి, స్రవంతి, పావని, పాఠశాల బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ టెంపుల్‌లో బోర్ ఏర్పాటు

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలంలోని సీతంపేట గ్రామంలో గల హనుమాన్ దేవాలయంలో గురువారం బోర్ ఏర్పాటు చేశారు. గ్రామ తాజా మాజీ సర్పంచ్ పులిపాక నగేష్ బోర్ ఏర్పాటు పనులను ప్రారంభించారు. హనుమాన్ దేవాలయంలో భక్తులు, హనుమాన్ దీక్షాపరులు, బ్రహ్మంగారి దీక్షాపరులు దీక్ష తీసుకున్న సమయంలో మంచినీటి కోసం ఇక్కట్లు ఎదుర్కొవాల్సి వస్తుందగా, ఈ విషయాన్ని మంత్రి శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన మంత్రి బోర్ ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబుకు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబుకు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందంకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు లింగం రామయ్య, గంగుల రాజలింగు, ఇరుగురాల రాజమల్లు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కూరాకుల పర్వతాలు, కాంగ్రెస్ నాయకులు ఇంద్ల సది, మామిడి సంపత్, గంగుల కుమార్, ఇందారపు నవీన్, లింగం చంద్రయ్య, రావుల రాజ్‌కుమార్, రావుల కుమారస్వామి, గంగుల రాజయ్య, బండి శంకర్, మామిడి రామయ్య, బియ్యాల కిరణ్, గ్రామస్తులు జక్కుల ముత్తయ్య, కూరాకుల ఓదెలు, జక్కుల ఓదెలు, ఇంద్ల ఓదెలు, లింగం రాజయ్య, లింగం మల్లయ్య, నునేటి ఓదెలు తదితరులున్నారు.





## మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షునిగా గడిపెల్లి మల్లేష్

మంథని ప్రభాతవార్త



సిఐటియు అనుబంధ సంఘమైన మంథని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షునిగా గడిపెల్లి మల్లేష్ గురువారం రెండవ సారి ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. మంథని మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ నాలుగవ మహాసభ సందర్భంగా సభ్యులంతా కలిసి గడిపెల్లి మల్లేష్ ను ఎన్నుకున్నట్లు ఏకగ్రీవ తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా గడిపల్లి మల్లేష్ మాట్లాడుతూ మంథని మున్సిపాలిటీ కార్మికులు స్థానికంగా ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పోరాటాలు నిర్వహించి సమస్యలను పరిష్కరించుకున్నామని ఇకముందు సైతం తమ హక్కులను పరిరక్షి ంచుకుంటామన్నారు..ఇదే పోరాట స్ఫూర్తితో రానున్న కాలంలో మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికై రాజీ లేని పోరాటాలు నిర్వహిస్తామన్నారు. తనను రెండవసారి అధ్యక్షునిగా ఎన్నుకున్న కార్మికులకు సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ సమావేశంలోనే గౌరవ అధ్యక్షులుగా బూడిద గణేష్, చింతల గోవింద్, ప్రధాన కార్యదర్శిగా చిప్పకుర్తి చందు, గౌరవ సలహాదారులుగా వడ్లకొండ దేవేందర్, ఇరుగాల వేణును ఎన్నుకున్నారు. గడి పెల్లి మల్లేష్ ఎన్నిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు

## ఏఎంసి చైర్మన్ వెంకన్నకు సన్మానం



మంథని రూరల్ ప్రభాతవార్త

మంథని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నూతనంగా నియామకమైన కుడుదుల వెంకన్నను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, సంఘ డైరెక్టర్లు ఘనంగా సత్కరించినారు. గురువారం మంథని ఏఎంసి కార్యాలయంలో . డైరెక్టర్లు కన్నెబోయిన ఓదెలు, ఎండి అంకుస్, రావికంటి వెంకటేష్ లతో పాటు పాలక వర్గాన్ని శాలువాతో సత్కరించి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపినారు. శ్రీనివాస్ మాట్లాడుతూ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు నమ్మిన బంటుగా ఉంటూ గత ఎన్నికల్లో మంత్రి శ్రీధర్ బాబు విజయంలో వెంకన్న కీలక పాత్ర పోషించారని అన్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన వెంకన్నకు కాంగ్రెస్ పార్టీ ద్వారా తగిన గుర్తింపు లభించిందన్నారు. మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన వెంకన్నను ఏఎంసి చైర్మన్ గా నియమించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శ్రీధర్ బాబు, మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు లకు కృతజ్ఞతలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్లు కొత్త శ్రీనివాస్, లెక్కల కిషన్ రెడ్డి, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, నాయకులు ఊదరి శంకర్, పెంటరి రాజు, సాదుల శ్రీకాంత్, దొరగోర్ల శ్రీనివాస్, మంథని శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ ఆరెల్లి కిరణ్ గౌడ్, నాయకులు పర్శవేని మోహన్,ఆరెల్లి వరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన గొట్టెముక్కుల కాంతమ్మ ఇటీవల మృతి చెందగా గ్రామ నాయకుల ద్వారా సమాచారం అందుకొన్న మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎక్కెటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు సాహెబ్ హుస్సేన్, సీనియర్ నేతలు గంగాడి తిరుపతి రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ ఉయ్యాల తిరుపతి, మాజీ వార్డు సభ్యుడు ఉయ్యాల రాజులు మృతురాలి కుమారుడు రాజిరెడ్డిని పరామర్శించి, మృతికి కారణాలు తెలుసుకొని ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# కేజీబీవీ నాన్ టీచింగ్ స్టాఫ్‌కు ఉద్యోగ భద్రత కల్పించాలి

గొల్లపల్లి, ప్రభాతవార్త :

కేజీబీవీ పాఠశాలలో పనిచేసే వారికి కనీస వేతనం అందజేయడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, ఆర్ డి వో మధుసూదన్ లకు వేరు వేరుగా కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ యూనియన్ సభ్యులు గొల్లపల్లి మండల కేంద్రంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, పి ఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందజేయాలన్నారు. పూర్తిస్థాయిలో స్కావెంజర్లు ఇతర సిబ్బంది లేకపోవడం వల్ల నాన్ టీచింగ్ వర్కర్స్ కు పని భారం పెరిగిందని కేజీబీవీ పాఠశాలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఏఎన్ఎం లకు నైట్ డ్యూటీ ల విధులను తొలగించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు అనుగుణంగా సిబ్బందిని రిక్రూట్మెంట్ చేయాలని కేజీబీవీ సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగాలు అన్నిటిలో సర్వీస్ కాలానికి వెయిటేజ్ ఇవ్వాలి రిటైర్మెంట్ వయస్సును 65 సంవత్సరాలకు



పెంచాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్ రాష్ట్ర కోశాధికారి గొర్రె లక్ష్మక్క, జిల్లా అధ్యక్షురాలు సభ్యులు కళావతి, లక్ష్మి ..., జమున , పుష్పలత, శ్రీలత , సంతోష, లావణ్య, రా , శంకరవ్వ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా మైదానానికి ప్రొసీడింగ్ అందజేసిన మంత్రి అడ్లూరి

గొల్లపల్లి, ప్రభాతవార్త :

గొల్లపల్లి మండల కేంద్రంలో క్రీడమైదానానికి కేటాయించిన ఏడెకరాల ప్రొసీడింగ్ పత్రాలను సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ లు యువకులకు అందజేశారు. మండల కేంద్రంలోని యువకులు విద్యార్థులు క్రీడలు ఆడుకోవడానికి మైదానం లేకపోవడంతో కొద్దిరోజుల క్రితం సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ ను కలిసి క్రీడ మైదానం కోసం స్థలాన్ని కేటాయించాలని విన్నవించారు. క్రీడాకారులకు స్థలం కేటాయిస్తామని మాట ఇచ్చారు. స్పందించిన మంత్రి అట్టి స్థలాన్ని అధికారుల తో కలిసి పరిశీలించారు. క్రీడ మైదానానికి ఏడెకరాల స్థలాన్ని కేటాయించాలని అధికారులను ఆదేశించారు. ఇచ్చిన మాట ప్రకారం క్రీడాకారులకు గురువారం గొల్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్రీడా మైదానానికి కేటాయించిన ప్రొసీడింగ్ పత్రాలను స్థానిక నాయకులు, యువకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్



భీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి, నాయకులు రాపల్లి గంగన్న, కాసారపు అరవింద్ గౌడ్, తాడూరి సత్యనారాయణ, చెవులమద్ది వినోద్, దిలీప్, నవీన్, విజయ్, గంగాధర్, ప్రవీణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు

# ధర్మపురి వార్త

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

ధర్మపురి, ప్రభాతవార్త



ధర్మపురి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. రేకుర్తి కంటి ఆసుపత్రి వైద్యుల సహకారంతో నిర్వహించిన ఇట్టి శిబిరంలో వైద్యులు నేత్ర సమస్యలు ఉన్నవారిని పరీక్షి... ంచి 33! మందికి మందికి మూత బిందువు సమస్య ఉందని గుర్తించి శస్త్ర చికిత్స చేయాల్సి ఉంటుందని నిర్ధారించారు. దాంతో వారిని శస్త్ర చికిత్స కోసం ప్రత్యేక వాహనంలో రేకుర్తి లోని ఆసుపత్రికి తరలించారు. శుక్రవారం వారికి ఆపరేషన్ నిర్వహించి శనివారం తిరిగి తీసుకువస్తామని లయన్స్ క్లబ్ బాధ్యతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ బాధ్యులు మామిడాల రవీందర్, సర్దారావు , పప్పుల శ్రీనివాస్, పిన్న శ్రీనివాస్, ఇందారపు రామకృష్ణ, భీమనాతి అశోక్ రంగా హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యలు పరిష్కరించాలని వినతి


గొల్లపల్లి, ప్రభాతవార్త :



గ్రామంలోని సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండలంలోని చిల్వ కోడూర్ యువకులు పంచాయతీ కార్యదర్శి కి వినతిపత్రం అందజేశారు. వర్షా కాలంలో వాతావరణ మార్పుల వల్ల దోమల తో విష జ్వరాలు, మలేరియా, డెంగి ఫీవర్లు తదితర వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున దోమల నివారణకు శానిటేషన్ చేపించాలని విన్నవించారు. గ్రామంలో వీధి కుక్కల బెడద పెరిగిపోయిందని వాటిని పెట్ హౌస్ కు తరలించే చర్యలు తీసుకోవాలని కోతుల బెడద అధికంగా ఉందని వాటిని కూడా ఇతర ప్రాంతాలకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని వీధిలైట్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దిటి.మహేష్, అల్లాడి. వేణు, విట్టల.లక్ష్మణ్, దాసరి. వెంకటేష్ ముద్దం.రమేష్, తాండ్ర.స్వామి, బుసరపు. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎల్ రమణ తనయుడు నిశ్చితార్థ వేడుకకు హాజరైన మాజీ మంత్రి రాజేశం గౌడ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



శాసనమండలి సభ్యులు ఎల్. రమణ వి కుమారుడు కార్తికేయ నిశ్చితార్థ వేడుక గురువారంహైదరాబాద్‌లోని మారియట్ హోటల్ అండ్ కన్వెన్షన్ సెంటర్‌లో ఘనంగా నిర్వహించారుఈ వేడుకలో మాజీ మంత్రివర్యులు తెలంగాణ రాష్ట్ర తొలి ఆర్థిక సంఘం చైర్మన్ జి. రాజేశం గౌడ్ , మాజీ మంత్రివర్యులు శ్రీ సుద్దాల దేవయ్య ,పెద్దపల్లి శాసనసభ్యులు విజయ రమణ రావు పలువురు ప్రముఖ నాయకులు, బంధుమిత్రులు పాల్గొని నూతనంగా నిశ్చితార్థం చేసుకున్న యువజంట కార్తికేయ, యశస్విని దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా అతిథులు యువజంటకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి జీవితం ఆనందంగా, ఆరోగ్యంగా, సమృద్ధిగా సాగాలని ఆకాంక్షించారు.

## రాయితీపై వ్యవసాయ పరికరాలు

గొల్లపల్లి , ప్రభాతవార్త :

మండలంలోని రైతులకు ప్రభుత్వం రాయితీపై వ్యవసాయ పరికరాలు అందజేస్తున్నామని అవసరమైన రైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బోట్ల కరుణ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ వ్యవసాయ యాంత్రికరణ ఉప పథకం కింద సన్న చిన్న కారు రైతులు , ఎస్సీ , ఎస్టీ, మహిళా రైతులకు 50 శాతం, ఇతర రైతులకు 40 శాతం రాయితీపై వ్యవసాయ పరికరాలు పొందవచ్చునని తెలిపారు. ఈ పథకంలో భాగంగా మండలానికి సీడ్ కం ఫెర్టిలైజర్ డ్రిల్ 3, బన్ ఫార్మర్ 1, బ్రష్ కట్టర్ 3, పవర్ టిల్లర్ 1 , రోటవేటర్ 14, స్ట్రాబెలర్ 3, బ్యాటరీ ఆపరేటెడ్ స్ప్రేయర్215, పవర్ స్ప్రేయర్4, పవర్ విడర్ 1, డిస్క్ హ్యారో 18 పరికరాలు అందుబాటులో ఉన్నాయని ఆసక్తిగల రైతులు సంబంధిత పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని కోరారు

## సింగరేణి యాజమాన్యం క్వార్టర్లకు మరమ్మత్తులు చేయించాలి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



యైటింక్లయిన్‌కాలనీ, పోతనకాలనీల్లోని సింగరేణి క్వార్టర్లకు యాజమాన్యం మరమ్మత్తులు చేయించాలని సంగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం సింగరేణి ఆర్జీ 2 జీఎం బి.వెంకటయ్యకు ఆయన వినతి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యైటింక్లయిన్‌కాలనీ, పోతనకాలనీల్లోని సింగరేణి క్వార్టర్లలో నివసిస్తున్న కార్మిక కుటుంబాలు పెనుప్రమాదంలో ఉన్నాయని అన్నారు. ఇంటి పైకప్పు పెచ్చులు ఊడి కార్మికులు, వారి కుటుంబ సభ్యుల మీద పడి గాయపడుతున్నారని తెలిపారు. వర్షం కురిస్తే పైకప్పు నుంచి లీకేజీలతో ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా క్వార్టర్లకు మరమ్మత్తులు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుంట ప్రవీణ్ కుమార్, సోమారపు వెంకన్న, అట్లసంపత్ కుమార్, రాంసాగర్, రాంప్రసాద్, సారంగం, సాంబారావు, సంపత్, విజయకుమార్ రెడ్డి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పౌర హక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

ఎండపల్లి, ప్రభాతవార్త:

రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన



కలిగి ఉండాలని అధికారులు పేర్కొన్నారు ,మండల కేంద్రంలో మండల గిర్దావర్ అన్వేష్ ఆధ్వర్యంలో గురువారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రామచంద్రం మండల వ్యవసాయ అధికారి మహేష్, పలు శాఖల అధికారులు, సంక్షేమ వసతిగృహ సంక్షేమ అధికారి అప్సర్ ,మహిళా సంఘాల ప్రతినిధులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## భూభారతి దరఖాస్తులను పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

గొల్లపల్లి, ప్రభాతవార్త :



భూ భారతి రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వాటిని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తహసిల్దార్ వరదన్‌ను ఆదేశించారు. గురువారం మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గత నెలలో నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి ఆగస్టు 14 లోగా పూర్తిచేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులు, ఇతరులకు అవసరమయ్యే మీ సేవా సర్టిఫికెట్లను పెండింగ్ లో ఉండకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. తాహసిల్దార్ వరదన్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

# పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి

**▶ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి**
**అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



అర్హులైన పెద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గురువారం మండలంలో పోచమ్మ ఫంక్షన్ హాల్ లో అర్హులైన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను మంత్రి , జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తో కలిసి పంపిణీ చేశారు. అదే విధంగా21 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలోని మండల పరిధిలో రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిర్వహించాలని ఆదేశించారు. అలానే రేషన్ కార్డు రాని వారు కంగారు పడాల్సిన పని లేదని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని, కార్డు రాని వారు మీసేవాలో కానీ.. లేదంటే ప్రజాపాలనలో మరో సారి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తెలంగాణలో దాదాపు 10 సంవత్సరాల తర్వాత.. కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసే రేషన్ కార్డుల్లో కొత్త పేర్లను కూడా కలిపేందుకు అవకాశం కల్పించామని తెలిపారు. వాటన్నింటిని పరిశీలించిన తర్వాత అర్హులైన వారికి మళ్లీ కార్డులు పంపిణీ చేస్తామని వెల్లడించారు. ఇప్పటికే ఎన్నోసార్లు దరఖాస్తు చేసుకున్నప్పటికీ అందని కార్డులు ఇప్పుడు వారి చేతుల్లోకి రానుండటంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ బియ్యం, నిత్యావసర వస్తువులు తక్కువ ధరకు అందించేందుకు ఈ కార్డులు కీలకం కానున్నాయి.రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ దిశగా చేసిన మరో గొప్ప అడుగు అని పలువురు పేర్కొంటున్నారు. తద్వారా మరిన్ని పేద కుటుంబాలు ప్రభుత్వ ప్రోత్సాహక పథకాల నుండి లబ్ధిపొందే అవకాశం కలుగనుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధు సుధన్, బీసీ వెల్ఫేర్ అధికారి సునీత, డి ఎస్ ఓ జితేందర్ రెడ్డి, మండల తహసిల్దార్ మజీద్,ఎంపీడీవో అఫ్జల్ మియా, మండల అధ్యక్షులు వేముల సుభాష్, ఉపాధ్యక్షులు నగునూరి నర్సాగౌడ్, మండల యూత్ అధ్యక్షులు సిగిరి అంజిత్ కుమార్ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు కండ్లే మదన్,తాడేపు లింగన్న, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులు విధులను సమర్థవంతంగా నిర్వహించాలి

**అడిషనల్ డిజిపి అబిలాష్ బిస్ట్**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పోలీసులు విధులను సమర్థవంతంగా నిర్వహించాలని అడిషనల్ డిజిపి అబిలాష్ బిస్ట్ సూచించారు. పెద్దపల్లి డిసిపి కార్యాలయాన్ని అడిషనల్ డిజిపి అబిలాష్ బిస్ట్ గురువారం సందర్శించారు. డిసిపి కార్యాలయానికి చేరుకున్న అడిషనల్ డిజిపి అబిలాష్ బిస్ట్‌కు పెద్దపల్లి డిసిపి కరుణాకర్ మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఎఆర్ సాయుధ దళ సిబ్బంది గౌరవ వందనం చేశారు. అనంతరం పెద్దపల్లి జోన్ పరిధిలోని డిసిపి, ఎసిపి, ఎస్‌హెచ్ఒ, మహిళా పోలీసు అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. తదనంతరం పోలీసు అధికారుల, సిబ్బంది డ్యూటీలు , పోస్టింగ్‌లు, సెలవులు, పోలీస్ స్టేషన్‌లో నిర్వహిస్తున్న డ్యూటీల గురించి, పని చేయు ప్రదేశంలో సమస్యలు, కుటుంబం తరుపున ఏవైనా సమస్యలు ఉంటే అడిగి తెలుసుకున్నారు. మహిళా సిబ్బంది, మెన్‌తో సమానంగా పిటిషన్ ఎంక్వయిరీ, బ్లూ కోల్ట్స్, పెట్రోలింగ్ డ్యూటీ, కైనెట్ డ్యూటీ, కోర్ట్ డ్యూటీ, పోలీస్ స్టేషన్ డ్యూటీలతో పాటు బయట డ్యూటీలు చేయడానికి ధైర్యంగా సిద్ధంగా ఉన్నాడాలన్నారు. పోలీస్ స్టేషన్‌లో స్కూటీలు ఏర్పాటు చేయాలని, మహిళా సిబ్బందికి డ్రైవింగ్ శిక్షణ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి డిసిపి కరుణాకర్, గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి మల్లారెడ్డి, ట్రాఫిక్ ఎసిపి శ్రీనివాస్, పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్, సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, గోదావరిఖని టూ టౌన్ సిఐ ప్రసాద్ రావు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్‌రూమ్ పెండింగ్ పనులు పూర్తి చేయాలి

- ◆మౌళిక సౌకర్యాలన్నీ కల్పించాలి
- ◆విధుల్లో అధికారులు అలసత్వం వహించద్దు
- ◆పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి
- ◆కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:



కొత్తపల్లి మండలం చింతకుంట లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మౌలిక వసతులు,అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. పెండింగ్లో ఉన్న పనులన్నీ సత్వరమే పూర్తి చేయాలని సూచించారు. గురువారం కొత్తపల్లి మండలం చింతకుంటలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి పరిశీలించారు. పెండింగ్లో ఉన్న పనులపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.అందుకు గల కారణాలపై ఆరా తీశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఇంకా ఏమేమి పనులు పెండింగ్లో ఉన్నాయని వాకబు చేశారు. పెండింగ్లో ఉన్న పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. వాటికి అధిక ప్రాధాన్యత ఇస్తూ సత్వరమే పూర్తి చేయాలనీ, డబ్బులు బెడ్ రూమ్ ఇండ్లకు అన్ని హంగులు కల్పించి రెడీ చేయాలన్నారు. డబుల్ బెడ్



రూమ్ లకు ఎక్కడా ఏమి అవసరం ఉన్నా వాటి పనులు చేపట్టాలనీ, ఇందులో ఉదాసీనంగా ఉండవద్దని అధికారులకు సూచించారు. పనులకు సంబంధించిన ప్రతిపాదనలు తయారుచేసి అధికారులకు అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. దాదాపు 660 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో పెండింగ్ పనులను పూర్తి చేయాలని తెలిపారు.పనులకు సంబంధించిన అంశంపై తాము సహకరిస్తామనీ, అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో సకల వసతులు కల్పించి, అన్ని హంగులతో రెడీ చేయాలని ఆదేశించారు. అనంతరం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించిన పనులపై మున్సిపల్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. పనులు పెండింగ్లో పెట్టడానికి గల కారణాలు.. ఏమేం పనులు చేపట్టాలి.. ఇంకా ఎన్ని రోజుల సమయం పడుతుంది. ఎంత నిధుల అవసరమవుతాయి.. అనే అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ పనులను అధికారులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా అధికారులు విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దనీ, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పనులను పూర్తి చేయాలన్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలనీ అలసత్వం వహించవద్దని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలోఆర్ అండ్ బి ఈఈ నరసింహాచారి,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్**

ముస్తాబాద్, ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, ముస్తాబాద్ మండల నామాపూర్ గ్రామం లోని తెలంగాణ మోడల్ స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులు, టాయిలెట్స్, స్టోర్ రూమ్ లను స్వయంగా తిరిగి పరిశీలించారు. విద్యార్థులచే హింది ఇంగ్లీష్ పాఠాలను చదివించి పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. స్కూల్ లోని విద్యార్థులతో కాసేపు ముచ్చటించి వారు ఏమి తిన్నారు ఎలా ఉంది ఫుడ్ అని అడిగి తెలుసుకుని, టేబుల్ టెన్నిస్ గేమ్స్ ఆడాలని పేర్కొన్నారు. హాజరు వివరాలు స్వయంగా పరిశీలించి అటెండెన్స్ వివరాలు తెలుసుకున్నారు.



# ఓదెల మల్లన్న ఆలయ అభివృద్ధికి కృషి

**-నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన**
**ఎమ్మెల్యే విజయరమణా రావు**

ఓదెల ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ పెద్దపల్లి అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ మల్లికార్జున స్వామి ఆలయానికి తాజాగా కొత్త పాలకవర్గాన్ని నియమించింది పాలకవర్గ సభ్యులను ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని తన నివాసంలో ఆలయ చైర్మన్ చీకట్ల మొండయ్య ను నూతన పాలకవర్గ సభ్యులు జంగం కొమురయ్య, కోదాటి మనోహర్రావు, జీలుక రవీందర్, కట్కూరి సమ్మిరెడ్డి, కొండ శ్రీనివాస్ గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్, నాగపురి రవి గౌడ్ , చీకట్ల మొండయ్య, తీర్థాల రాజారం, వీరవేని రవి, ఉప్పుల శ్రావణ్ కుమార్, గంటా రమేష్, సామల యమున లను ఘనంగా సన్మానించిన తదుపరి పాలకవర్గం సభ్యులను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలోని అతి పెద్ద ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఓదెల మల్లన్న ఆలయం రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఒకటిగా నిలుస్తోందని చెప్పారు. ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసి భక్తులకు మెరుగైన సౌకర్యాలను కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. పాలకవర్గ సభ్యులు సేవా భావంతో పనిచేస్తూ ఆధ్యాత్మికతను పెంపొందించేందుకు పాటు పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకవర్గ సభ్యులతో పాటు ఓదెల, సుల్తానాబాద్ మండలాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా పద్మశాలి సేవ సంఘం నాయకులు పాల్గొన్నారు.



## బంజారా నాయకుల ముందస్తు అరెస్ట్

వీర్నపల్లి ప్రభాత వార్త:

రాష్ట్ర బంజారా పెద్దల పిలుపు మేరకు బంజారాలకు మంత్రి పదవులు ఇవ్వాలని హైదరాబాద్ గాంధి భవన్ ముట్టడి నేపథ్యంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షులు గుగులోత్ సురేష్ నాయక్ ను గురువారం రోజు వీర్నపల్లి మండల పోలీస్ స్టేషన్లో ముందస్తు ప్రివెంటివ్ అరెస్ట్ చేయడం జరిగింది

## టెన్త్ విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ.

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.



.సి,ఎస్,ఆర్ నిధులతో పదవ తరగతి విద్యార్థులకు మోడీ గిఫ్ట్ లో భాగంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రారంభించిన పదవ తరగతి విద్యార్థిని,విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో తంగళ్ళపల్లి మండలం ఓబులాపూర్ గ్రామంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్ల ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ పాఠశాలలో 10వ తరగతి చదువుకుంటున్న 24 మంది విద్యార్థులకు సైకిళ్లను అందజేయడం జరిగిందన్నారు.సైకిళ్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.బాగా చదువుకుని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపేందర్,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు,మాజీ ఎంపీటీసీ రాగుల రాజిరెడ్డి,జిల్లా కార్యదర్శి గజంకర్ చందు,తంగళ్ళపల్లి మాజీ ఫ్యాక్టరీ చైర్మన్ ఆసాని రామలింగారెడ్డి,బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కాసుగంటి రాజు రావు,బిజెపి సీనియర్ నాయకులు సందేవేని రాజు,వంశీ,నరేష్,సందీప్,ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు,బిజెపి సీనియర్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా తయారు చేస్తే కఠిన చర్యలు

వీర్నపల్లి ప్రభాత వార్త:

తెల్లవారుజామున వీర్నపల్లి ఎస్సై వేముల లక్ష్మణ్ కు తెలిసిన విశ్వసనీయ నమ్మకమైన సమాచారం మేరకు తన సిబ్బందితో కలిసి అడివిపదిర గ్రామంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టగా భూఖ్యా సుజాత, భూఖ్యా శివలాల్ ఇండ్లల్లో గుడుంబా పట్టుకొని వారిపై కేసు నమోదు చేయడం జరిగింది. దాదాపుగా 150 లీటర్ల ముడిసరుకు ఇతర ముడి పదార్థాలు ధ్వంసం చేయడం జరిగింది మండలంలో గుడుంబా తయారు చేసే వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై వేముల లక్ష్మణ్ అన్నారు

## పూర్వ విద్యార్థుల వితరణ

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



మండలములోని గాలిపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు 198990 కి చెందిన పదవతరగతి పూర్వ విద్యార్థులు టైలు!! బెల్ట్ లు గురువారం వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి ముఖ్యఅతిథి మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, పాఠశాల పూర్వ విద్యార్థులు బద్ధం రవీందర్ రెడ్డి,చేరాల సుధాకర్ మరియు ఉపాధ్యాయులు బ్రహ్మచారి స్వామి, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## న్యాయవాది ఇస్మాయిల్ ఆశయాలను కొనసాగిద్దాం

భువనగిరి రూరల్ జూలై 31 ప్రభాతవార్త

: సీనియర్ న్యాయవాది ఇస్మాయిల్ స్ఫూర్తితో న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే ధ్యేయంగా న్యాయవాదులు ఐక్యంగా ఉండి పోరాడుదామని ఐలు జిల్లా అధ్యక్షులు, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డా. బొల్లెపల్లి కుమార్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక జిల్లా కోర్టులోని బార్ అసోసియేషన్ హాలులో ఎండి. ఇస్మాయిల్ గారి 2వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## ఎంపీ నిధులు ద్వారా రెండు బోర్లు మంజూరు

గంభీరావు పేట,ప్రభాతవార్త

:కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ నిధులు ద్వారా గంభీరావుపేట మండల కేంద్రానికి రెండు బోర్లు మంజూరయ్యాయి. మండల బిజెపి అధ్యక్షుడు కోడ రమేష్ అధ్యక్షతన గురువారము రెండు బోర్ల ఏర్పాటుకు భూమి పూజ నిర్వహించారు. మండల కేంద్రంలో తాగునీటి సమస్య ఉందని తెలపడంతో వెంటనే రూ. నాలుగు లక్షలతో రెండు బోర్లు, వాటి మోటార్లకు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. గ్రామంలోని బీసీ డబుల్ బెడ్ రూమ్ బీసీ కాలనీలో ఒక బోరు, గాంధీ విగ్రహం పంచాయతీ ట్యాంకు వద్ద రెండవ బోర్ ను వేశారు. ప్రజల దాహార్తి తీర్చే లక్ష్యంగా బోర్లు మంజూరు కి కృషి చేసిన జిల్లా బిజెపి అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, నిధులు మంజూరు చేసిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, ఎంపీ బండి సంజయ్ కుమార్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధులు దేవసాని కృష్ణ, గడ్డమీది ప్రసాద్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి విగ్నేష్ గౌడ్, కోశాధికారి నాగరాజు గౌడ్, ఉపాధ్యక్షులు నర్సింలు, సీనియర్ నాయకులు గంట అశోక్, పత్తి స్వామి, రాజు గౌడ్, డాక్టర్ సత్యనారాయణ, దేవేందర్ యాదవ్, కృష్ణ కాంత్, పుల్యానాయక్, రాజిరెడ్డి, బాలరాజు, నరేష్ లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## వరలక్ష్మి హాస్పిటల్ ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.

ముస్తాబాద్, ప్రభాతవార్త

ముస్తాబాద్ మండల కేంద్రంలో వరలక్ష్మి ప్రవేట్ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కె.కె మహేందర్ రెడ్డి విచ్చేసి డాక్టర్ బొప్ప సాగర్ కలిసి హాస్పిటల్ ను ప్రారంభించారు. అనంతరం హాస్పిటల్ వైద్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కేకే మహేందర్ రెడ్డిని శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ కో కన్వీనర్ కణమేని చక్రధర్ రెడ్డి. మండల అధ్యక్షులు బాల్ రెడ్డి. ఏఎంసీ చైర్మన్ తలారి రాణి నర్సింలు కాంగ్రెస్ నాయకులు గజ్జల రాజు కుక్కల దేవేందర్. వైద్యులు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సురేష్ నాయక్ కు జన్మదిన శుభాకాంక్షలు

వీర్నపల్లి ప్రభాత వార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షులు గుగులోతు సురేష్ నాయక్ కు మండల సెస్ డైరెక్టర్ మడుగుల మల్లేశం, జిల్లా కో అప్షన్ సభ్యులు చాంద్ పాషా,వీర్నపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ బోయిని రవి, గర్జనపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ దర్శనల రామస్వామి,జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు జన్మదినం సందర్భంగా వారు మాట్లాడుతూ సురేష్ నాయక్ ఆయురారోగ్యాలతో ఉంటు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుతూ మండలంలో బి ఆర్ ఎస్ పార్టీ బలోపేతానికి మండల అభివృద్ధి కి పాటుపడాలని రాబోయే రోజుల్లో మండల ప్రజలతో మరింత మమేకమై ఉండాలని మండల గిరిజన ప్రజల తరుపున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

## పౌర హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత

భువనగిరి రూరల్ జూలై 31 ప్రభాతవార్త

:భారత రాజ్యాంగం కల్పించబడిన పౌర హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు బర్రె సుదర్శన్, భువనగిరి డిప్యూటీ తహసీల్దార్ కళ్యాణ్ లు అన్నారు. గురువారం భువనగిరి మండలం అనాజీపురం గ్రామంలో నిర్వహించిన పౌరహక్కుల దినోత్సవంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. డా" బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రకారం కుల వివక్ష ఉండరాదని, కులమతాలకు అతీతంగా అందరూ కలిసి సమన్వయంతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రమాదేవి, సోషల్ వర్కర్ కొడారి వెంకటేష్, హెచ్ డబ్ల్యూ ఓ నాగ సైదులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి బట్టు స్వాతి,వార్డు సభ్యులు వెంకటేష్, గ్రామ హెల్పర్ ,గ్రామ ఆశా వర్కర్లు బోగ పుష్ప, మైలారం పద్మ, ఎం ఎల్ హెచ్ పి విజయ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి

బీబీనగర్, జూలై 31 ప్రభాత వార్త:

పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్వీ భువనగిరి నియోజకవర్గం ఉపాధ్యక్షులు ఎం.డి మున్నా ప్రభుత్వాని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కార్పొరేట్ కళాశాలలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న బడుగు, బలహీన వర్గాలకు చెందిన పేద విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో అధిక ఫీజులను కట్టలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేకపోవడం చాలా బాధాకరమని, వెంటనే విద్యా శాఖ మంత్రి నియమించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచాలని ఎమ్మెల్యేకు వినతి

భువనగిరి రూరల్ జూలై 31 ప్రభాతవార్త:



భువనగిరి పట్టణ కేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం మున్సిపల్ కార్మికులు ఎమ్మెల్యేను కలిసి కార్మికుల వేతనాలను 26 వేలకు పెంచాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో గత 40 సరౌము నుండి పట్టణములోని 35 వార్డులలో మురికిని శుభ్రం చేస్తూ ప్రజల ఆరోగ్యం కోసం పట్టణాన్ని శుభ్రం చేస్తున్నామని, నిత్యావసర వస్తువుల రేట్లు అధికంగా పెరగడంతో చాలీచాలని జీతాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వెంకటేశం,రాంచందర్,రవి, భిక్షపతి,క్రాంతి కుమార్, రాణి, యాదగిరి, సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పీర్లకొట్టం పనులకు భూమీ పూజ

: బొమ్మలరామారం జూలై 31 ప్రభాతవార్త :

బొమ్మలరామారం మండల కేంద్రంలో పీర్ల కొట్టం నిర్మాణ పనులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గురువారం భూమి పూజ చేశారు.ముందుగా పాత పీర్ల కొట్టం వద్ద పిరీలకు ప్రత్యేక ప్రార్థన చేశారు.ఈ కార్యక్రమంలో భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అధ్దమడుగు రాజేష్ పైలెట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మర్రి భగవంతు రెడ్డిమాజీ ఉపసర్పంచ్ బేతాళ శ్రీనివాసులుమాజీ సర్పంచ్ రాంపల్లి మహేష్ గౌడ మాజీ ఎంపీటీసీ మైలారం ఈదమ్మ యదయ్య.మర్రి కృష్ణారెడ్డి. చీర సత్యనారాయణ. రాజు నాయక్.నాగిరెడ్డి ప్రేమ్ కుమార్ రెడ్డి. జూపల్లి శ్రీకాంత్. సాదుల ప్రవీణ్. కార్యకర్తలు పాల్గొన్నారు.

